SK1 one NEWS HD

www.seemakiranam.com
www.seemakiranamnews.com
epaper.seemakiranam.com

ప్రచురణ : కర్నూలు & శ్రీ పొట్టి శ్రీ రాములు నెల్లూరు జిల్లా.

సమాజాభివృద్ధి కోసం మా అక్షర పోరాటం

సీమకిరణం

SEEMAKIRANAM TELUGU DAILY

ఎడిటర్ : యస్. నజీర్ అహ్మద్ బాషా

జాతీయ తెలుగు దినపత్రిక

PUBLISHED BY : KURNOOL & SRI POTTI SRIRAMULU NELLORE DISTRICT

ప్రచురణ : కర్నూలు, నెల్లూరు. | ఎడిటర్ : ఎస్. నజీర్ అహ్మద్ భాషా | సంపుటి : 08 సంచిక : 177 | పేజీలు : 04, వెల రూ. 2 రూ/ | బుధవారం 07-10-2026

జల్ జీవన్ మిషన్ సభ.. పబ్లిసిటీ కోసమే



❖పబ్లిసిటీ కోసమే ప్రొద్దుటూరులో జల్ జీవన్ మిషన్ సభ.. వైఎస్ జగన్‌ను విమర్శించడమే లక్ష్యంగా సాగిందని వైఎస్సార్‌సీపీ వైఎస్సార్ కడప జిల్లా అధ్యక్షుడు పి.రవీంద్రనాథ్ రెడ్డి మండిపడ్డారు.

❖వైఎస్ జగన్ హయాంలోనే ఇంటింటికీ తాగునీరు, ఇళ్ల పట్టాల పంపిణీకి శ్రీకారం చుట్టారని.. గత ప్రభుత్వంలో పూర్తయిన పనులకు కూటమి ప్రభుత్వం క్రెడిట్ కొట్టేస్తోంది" అని రవీంద్రనాథ్ దుయ్యబట్టారు.'

పబ్లిసిటీ కోసమే ప్రొద్దుటూరులో జల్ జీవన్ మిషన్ సభ.. వైఎస్ జగన్‌ను విమర్శించడమే లక్ష్యంగా సాగిందని వైఎస్సార్‌సీపీ వైఎస్సార్ కడప జిల్లా అధ్యక్షుడు పి.రవీంద్రనాథ్ రెడ్డి మండిపడ్డారు. మిగతా 2లో

- స్త్రీశక్తి' 100 కోట్లకు పైగా ప్రయాణాలు పూర్తి చేసుకోవడం గర్వకారణం
- స్త్రీశక్తి పథకం కింద 100 కోట్లకు పైగా ఉచిత ప్రయాణాలు పూర్తి
- రోజుకు సగటున 24 లక్షల మంది మహిళలు ఉచితంగా ప్రయాణం
- ఈ పథకం ద్వారా మహిళలకు రూ.3,550 కోట్ల ఆదా జరిగిందన్న సీఎం
- మహిళలతో పాటు ఆర్టీసీ సిబ్బందికి ముఖ్యమంత్రి చంద్రబాబు అభినందనలు
- ఆంధ్రప్రదేశ్‌లో మహిళల కోసం ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న 'స్త్రీశక్తి' పథకం చారిత్రాత్మక మైలురాయిని చేరుకుంది.
- ఈ పథకం కింద రాష్ట్రవ్యాప్తంగా మహిళలు 100 కోట్లకు పైగా ఉచిత బస్సు ప్రయాణాలు పూర్తి చేసుకున్నారు.
- ఈ ఘనత పట్ల ముఖ్యమంత్రి చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు.
- రాష్ట్రంలోని ఆడబిడ్డల ఆదరణ, మాతృమూర్తుల ఆమోదంతోనే ఈ విజయం సాధ్యమైందని ఆయన అన్నారు.
- ఏడాది ఆగస్టు 15న ప్రారంభమైన స్త్రీశక్తి పథకం, 100 కోట్లకు పైగా ఉచిత ప్రయాణాలను పూర్తి చేసుకోవడం ఎంతో గర్వకారణం.

100 కోట్ల ప్రయాణాలతో 'స్త్రీ శక్తి'

చారిత్రాత్మక ఘనత

కూటమి సమన్వయ కమిటీ సభ్యులతో సీఎం చంద్రబాబు భేటీ



ఆంధ్రప్రదేశ్‌లో మహిళల కోసం ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న 'స్త్రీశక్తి' పథకం చారిత్రాత్మక మైలురాయిని చేరుకుంది. ఈ పథకం కింద రాష్ట్రవ్యాప్తంగా మహిళలు 100 కోట్లకు పైగా ఉచిత బస్సు ప్రయాణాలు పూర్తి చేసుకున్నారు. ఈ ఘనత పట్ల ముఖ్యమంత్రి మిగతా 2లో

ప్రకృతి, ప్రజలు, ప్రగతి సమన్వయమే

పవన్ కళ్యాణ్ విధానం



- పట్టణాలకు గ్రీన్ లంగ్స్ గా నగర వనాలు
- ఎకో టూరిజంతో గిరిజన యువతకు స్థానికంగానే ఉపాధి అవకాశాలు
- నల్లమల జంగిల్ సఫారీతో పర్యాటకానికి కొత్త ఆకర్షణ

ప్రకృతిని పరిరక్షిస్తూ అభివృద్ధికి బాటలు వేయడమే ఉప ముఖ్యమంత్రి, అటవీ, పర్యావరణ శాఖ మంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ గారి ఆలోచనా విధానమని ఏపీ గ్రీన్ ఎగ్జిక్యూటివ్ మిగతా 2లో

"ఓటు దొంగలారా.. పదవి వదిలేయండి"

- బారికేడ్లు ఎక్కిన రాహుల్ గాంధీ
- ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) ప్రక్రియపై ఎన్నికల సంఘాన్ని ప్రశ్నిస్తూ ప్రతిపక్ష ఇండి కూటమి ఎంపీలు చేపట్టిన నిరసనలో మంగళవారం తీవ్ర ఉద్రిక్తత నెలకొంది



న్యూఢిల్లీ: ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) ప్రక్రియపై ఎన్నికల సంఘాన్ని ప్రశ్నిస్తూ ప్రతిపక్ష ఇండి కూటమి ఎంపీలు చేపట్టిన నిరసనలో మిగతా 2లో

కేంద్ర క్యాబినెట్ భేటీ.. కీలక నిర్ణయాలు

- మంగళవారం జరిగిన క్యాబినెట్ భేటీలో కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుంది.
- రవాణా, లాజిస్టిక్స్ రంగాల సమగ్ర అభివృద్ధికి ఇంటిగ్రేటెడ్ ట్రాన్స్‌పోర్ట్ అండ్ లాజిస్టిక్స్ అథారిటీ ఏర్పాటుకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది.



మంగళవారం జరిగిన క్యాబినెట్ భేటీలో కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుంది. రవాణా, లాజిస్టిక్స్ రంగాల సమగ్ర అభివృద్ధికి ఇంటిగ్రేటెడ్ ట్రాన్స్‌పోర్ట్ అండ్ మిగతా 2లో

బ్యాంకు ఉద్యోగులకు 5 రోజులే పని అమలు చేయండి



❄ప్రత్యామ్నాయంగా షిఫ్ట్ విధానం తీసుకురండి:

❄మాజీ మావోయిస్టులను తమ పార్టీలోకి ఆహ్వానించిన కవిత

❄ప్రజాసేవ చేసేందుకు మాజీ మావోలు తమ పార్టీలో చేరాలన్న కవిత

❄వేములవాడ ఆలయంలో మేత, నీరు లేక గోవులు మరణిస్తున్నాయని ఆవేదన

❄కాంగ్రెస్ ప్రభుత్వం దిశానిర్దేశం కోల్పోయిందని వ్యాఖ్య

బ్యాంక్ ఉద్యోగుల డిమాండ్‌పై కేంద్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించి వారానికి ఐదు రోజుల పని విధానాన్ని అమలు చేయాలని తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. బ్యాంకు ఉద్యోగులు చేస్తున్న డిమాండ్ న్యాయబద్ధమైనదేనని, అధిక పనిభారంతో సతమతమవుతున్న బ్యాంకు ఉద్యోగులు ఐదు రోజుల పని దినాల డిమాండ్ మిగతా 2లో

- ★జలవిద్యుత్ ఉత్పత్తి 4 వేల మెగావాట్లు తగ్గింది- మొత్తంగా 8 వేల మెగావాట్ల అదనపు భారం పడింది
- ★రాష్ట్రంలో విద్యుత్ డిమాండ్ భారీగా పెరగడంతోపాటు జలవిద్యుత్ ఉత్పత్తి తగ్గినప్పటికీ ప్రజలకు ఎక్కడా విద్యుత్ కోతలు లేకుండా సరఫరా చేస్తున్నామని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు.
- ★గతంలో ఇదే సమయంలో రాష్ట్ర విద్యుత్ పీక్ డిమాండ్ 15 వేల మెగావాట్లు ఉండగా ప్రస్తుతం దాదాపు 20 వేల మెగావాట్లకు చేరిందన్నారు.
- ★ఎల్‌నినో ప్రభావం వల్ల ఏర్పడిన వర్షాభావ పరిస్థితులతో నదులు, ప్రాజెక్టుల్లో నీటి లభ్యత తగ్గడంతో జలవిద్యుత్ ఉత్పత్తి సుమారు నాలుగు వేల మెగావాట్లు తగ్గిందని చెప్పారు.
- ★దీంతో మొత్తంగా ఎనిమిది వేల మెగావాట్ల అదనపు భారం ఏర్పడినప్పటికీ ట్రాన్స్‌కో, ఎస్పీడీసీఎల్, ఎన్పీడీసీఎల్ సంస్థలు సమర్థంగా పనిచేస్తూ నిరంతర విద్యుత్ సరఫరా చేస్తున్నాయని వెల్లడించారు.
- ★పులిచింతల జలవిద్యుత్ ఉత్పత్తి కేంద్రాన్ని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డితో కలిసి భట్టి విక్రమార్క మంగళవారం పరిశీలించారు.

డిమాండ్ పెరిగినా

కోతలు లేవు

గృహ వినియోగదారులకు 24 గంటలూ విద్యుత్ సరఫరా



రాష్ట్రంలో విద్యుత్ డిమాండ్ భారీగా పెరగడంతోపాటు జలవిద్యుత్ ఉత్పత్తి తగ్గినప్పటికీ ప్రజలకు ఎక్కడా విద్యుత్ కోతలు లేకుండా సరఫరా చేస్తున్నామని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. గతంలో ఇదే సమయంలో రాష్ట్ర విద్యుత్ పీక్ డిమాండ్ 15 వేల మెగావాట్లు ఉండగా ప్రస్తుతం దాదాపు 20 వేల మెగావాట్లకు చేరిందన్నారు. ఎల్‌నినో ప్రభావం వల్ల ఏర్పడిన వర్షాభావ పరిస్థితులతో నదులు, ప్రాజెక్టుల్లో నీటి లభ్యత తగ్గడంతో జలవిద్యుత్ ఉత్పత్తి సుమారు నాలుగు వేల మెగావాట్లు తగ్గిందని చెప్పారు. దీంతో మొత్తంగా ఎనిమిది వేల మెగావాట్ల అదనపు భారం ఏర్పడినప్పటికీ ట్రాన్స్‌కో, ఎస్పీడీసీఎల్, ఎన్పీడీసీఎల్ సంస్థలు సమర్థంగా పనిచేస్తూ నిరంతర మిగతా 2లో

స్థానిక సంస్థల్లో 34 శాతం బీసీ కోటా..

సుప్రీంకోర్టులో గెలుస్తాం



❄ఢిల్లీలో న్యాయ నిపుణులతో చర్చలు జరిపిన టీడీపీ నేతలు

❄బీసీలంటే వైసీపీకి ఎందుకంత వ్యతిరేకత అని రామ్మోహన్ నాయుడు ప్రశ్న

❄బీసీలకు రిజర్వేషన్లను అడ్డుకునే ప్రయత్నం చేస్తోందని మండిపాటు

❄ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక సంస్థల ఎన్నికల్లో వెనుకబడిన తరగతులకు (బీసీ) 34 శాతం రిజర్వేషన్లు సాధించేందుకు సుప్రీంకోర్టులోనూ పూర్తి అవకాశం ఉందని కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు ధీమా వ్యక్తం చేశారు.

ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక సంస్థల ఎన్నికల్లో వెనుకబడిన తరగతులకు (బీసీ) 34 శాతం రిజర్వేషన్లు సాధించేందుకు సుప్రీంకోర్టులోనూ పూర్తి అవకాశం ఉందని కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు ధీమా వ్యక్తం చేశారు. ఈ లక్ష్యంతోనే ఏపీ ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించిందని తెలిపారు. మిగతా 2లో

ప్రకృతితో అనుసంధానం ద్వారా ప్రజలకు

అనుభూతి, గిరిజన యువతకు ఉపాధి

ఎకో టూరిజం ప్రాజెక్టులతో కొత్త అనుభూతి

- నగర వనాల్లో స్వచ్ఛమైన, ఆహ్లాదకర వాతావరణం
- అన్ని ప్రాంతాలను కలిపేలా పర్యాటక అభివృద్ధి
- నగర వన యోజన పథకంలో భాగంగా రాష్ట్రంలోని 6 నగరవనాలను వర్చువల్ గా ప్రారంభించిన ఉప ముఖ్యమంత్రివర్యులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు



:రాష్ట్ర ప్రజలను ప్రకృతిలో మమేకం చేసి, వారికి మరిచిపోని మధురానుభూతులను ఇవ్వడంతోపాటు, గిరిజనులకు ఎకో టూరిజం జీవనోపాధులు మెరుగుపర్చడం ప్రభుత్వం ముందున్న లక్ష్యమని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు చెప్పారు. నల్లమల నుంచి మారేడుమిల్లి వరకు, బాపట్ల తీర ప్రాంత అందాల నుంచి మిగతా 2లో

ప్రజలకు దసరా, దీపావళి కానుక..

పెరగనున్న విద్యుత్ చార్జీలు

ఆకాశంలో బియ్యం, నిత్యావసరాల ధరలు తెలంగాణలో ప్రజల పరిస్థితి దారుణంగా తయారంది. దసరా, దీపావళి పండుగ ముందు ప్రభుత్వం ఏదైనా శుభవార్త చెప్తదేమో అని ఎదురు చూస్తున్న ప్రజలకు పిడుగు లాంటి వార్త తీసుకొచ్చింది ఈ ప్రభుత్వం అని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు విమర్శించారు.

తెలంగాణలో ప్రజల పరిస్థితి దారుణంగా తయారంది. దసరా, దీపావళి పండుగ ముందు ప్రభుత్వం ఏదైనా శుభవార్త చెప్తదేమో మిగతా 2లో

మీకు సర్వర్లు పనిచేస్తాయి..

మాకు మొరాయిస్తున్నాయా?

'ఎన్నికలు ఎప్పుడొచ్చినా సిద్ధంగా ఉండాలి'

- స్థానిక సంస్థల ఎన్నికలకు వైఎస్సార్‌సీపీ శ్రేణులు పూర్తి స్థాయిలో సిద్ధంగా ఉండాలని పార్టీ స్టేట్ కో-ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి స్పష్టం చేశారు.
- ఎన్నికల నోటిఫికేషన్ ఎప్పుడు వచ్చినా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలన్నారు.
- బీసీ రిజర్వేషన్లు, ఎస్ఐఆర్‌పై న్యాయపరమైన పరిణామాలు కొనసాగుతున్నాయని, రిజర్వేషన్లపై స్పష్టత వచ్చేవరకు మనం సైలెంట్ గా ఉండాల్సిన అవసరం లేదన్నారు.



తాడేపల్లి : స్థానిక సంస్థల ఎన్నికలకు వైఎస్సార్‌సీపీ శ్రేణులు పూర్తి స్థాయిలో సిద్ధంగా ఉండాలని పార్టీ స్టేట్ కో-ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి స్పష్టం చేశారు. ఎన్నికల నోటిఫికేషన్ ఎప్పుడు వచ్చినా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. బీసీ రిజర్వేషన్లు, ఎస్ఐఆర్‌పై న్యాయపరమైన పరిణామాలు కొనసాగుతున్నాయని, మిగతా 2లో

“ఓటు దొంగలారా.. పదవి వదిలేయండి”

మంగళవారం తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ పార్లమెంట్ నుంచి ఎన్నికల సంఘం కార్యాలయం వైపు ర్యాలీగా వెళ్లిన లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ సహా పలువురు ఎంపీలను పోలీసులు అడ్డుకున్నారు.పార్లమెంట్ నుంచి ప్రారంభమైన ర్యాలీలో కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ వాద్రా, ఎస్‌సీపీ-ఎస్పీ ఎంపీ సుప్రియా సూలే సహా పలువురు ప్రతిపక్ష నేతలు పాల్గొన్నారు. ఎంపీలు చేతుల్లో జ్ఞానేశ్ కుమార్ చిత్రాలతో కూడిన ప్లకార్డులు పట్టుకుని నినాదాలు చేశారు. “ఓటు దొంగలారా.. పదవి వదిలేయండి” అంటూ నినాదాలు చేశారు. నితి ఆయోగ్ కార్యాలయం సమీపంలో భారీ ఇనుప బారికేడ్లను ఏర్పాటు చేసి పోలీసులు ర్యాలీని అడ్డుకున్నారు.ఈ సమయంలో రాహుల్ గాంధీ బారికేడ్‌పైకి ఎక్కి త్రివర్ణ పతాకాన్ని ఊపారు. అనంతరం తృణమూల్ కాంగ్రెస్ ఎంపీ అభిషేక్ బెనర్జీ కూడా పోలీసులు ఏర్పాటు చేసిన బారికేడ్లపైకి ఎక్కారు. పోలీసులు ప్రియాంక గాంధీని నిర్బంధించేందుకు బస్సులోకి తీసుకెళ్లగా, ఆమె కొద్దిసేపటికే బస్సు నుంచి దిగి రాహుల్ గాంధీతో కలిసి ఆకాశవాణి భవన్ గేటు వద్దకు చేరుకున్నారు.రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, కాంగ్రెస్ ఎంపీ దీపేందర్ హుడా మరికొందరితో కలిసి ఆకాశవాణి భవన్ స్వాగత ద్వారం నుంచి ప్రాంగణంలోకి ప్రవేశించారు. అనంతరం వారు అక్కడ చెట్ట కింద కూర్చున్నారు. మరోవైపు ప్రియాంక గాంధీ, కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ సహా పలువురు ప్రతిపక్ష నేతలను ఢిల్లీ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.ఎస్ఐఆర్ ప్రక్రియలో అక్రమాలు జరిగాయని ఆరోపిస్తూ జ్ఞానేశ్ కుమార్‌ను తొలగించాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి. ఎస్ఐఆర్‌లో తొలగించిన ఓటర్ల పేర్లను తిరిగి చేర్చాలని, ప్రక్రియను రద్దు చేయాలని కూడా కోరుతున్నాయి. ఫారమ్-6లో మార్పులపై సుప్రీంకోర్టు చేసిన వ్యాఖ్యలు ఈ రాజకీయ వివాదాన్ని మరింత తీవ్రం చేశాయి. ఎన్నికల సంఘం మాత్రం ఎస్ఐఆర్‌కు సంబంధించిన నిర్ణయాలు ఏకగ్రీవంగానే తీసుకున్నామని చెబుతోంది.రాహుల్ గాంధీ ఈ సందర్భంగా మాట్లాడుతూ.. “నరేంద్ర మోదీ, అమిత్ షా, మోహన్ భగవత్ ‘ఓటు చోరీ’ ద్వారా దేశాన్ని హైజాక్ చేశారు. జ్ఞానేశ్ కుమార్ వారికి సహకరించారు. ఇది దేశద్రోహం. ఎవరూ తప్పించుకోలేరు. సుమారు 300 మంది ఎంపీలు ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్, మరో ఇద్దరు ఎన్నికల కమిషనర్లను కలవాలనుకున్నారు.

కేంద్ర క్యాబినెట్ భేటీ.. కీలక నిర్ణయాలు

లాజిస్టిక్స్ అథారిటీ ఏర్పాటుకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. అదేవిధంగా రూ.500 కోట్లకు పైబడిన ప్రాజెక్టుల పర్యవేక్షణ, చిన్న, మధ్యతరహా సంస్థల కోసం రూ.10 వేల కోట్ల గ్రోత్ ఫండ్‌కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. అధిక సామర్థ్యం ఉన్న సంస్థల్లో ఈక్విటీ పెట్టుబడులు పెట్టి తయారీ, సాంకేతికత, ఎగుమతులు, ఉపాధికి ప్రోత్సాహం ఇచ్చే విధంగా క్యాబినెట్ భేటీలో కీలక నిర్ణయం తీసుకున్నారు.ప్రధానమంత్రి నరేంద్రమోదీ అధ్యక్షతన ఈరోజు (మంగళవారం) ఢిల్లీలో కేంద్ర కేబినెట్ సమావేశం జరిగింది. ఈ భేటీలో పలు కీలక అంశాలపై మంత్రులతో మోదీ చర్చించారు. ఈ సందర్భంగా xxxx ఏర్పాటుకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. రవాణా, లాజిస్టిక్స్ రంగాల్లో పరిశోధనకు xxxx రవాణా రంగాల అనుసంధానానికి జాతీయ మాస్టర్ ప్లాన్ రూపొందించింది.అలాగే, రైల్వేలు, రోడ్లు, పోర్టులు, ఏవియేషన్‌కు ప్రణాళికలను సిద్ధం చేసింది. భారీ మౌలిక ప్రాజెక్టుల పర్యవేక్షణకు xxxx ఏర్పాటు చేసింది. రూ.10 వేల కోట్లతో చిన్న, మధ్యతరహా పరిశ్రమల వృద్ధి నిధి ఏర్పాటుకు కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. రూ.10 వేల కోట్లతో చిన్న, మధ్యతరహా పరిశ్రమల వృద్ధి నిధిని ఏర్పాటు చేయాలని కేంద్ర మంత్రి మండలి నిర్ణయించిం

బ్యాంకు ఉద్యోగులకు 5 రోజులే పని అమలు చేయండి

అమలు కోసం ఎప్పటినుంచో ఎదురుచూస్తున్నారన్నారు. ఈ మేరకు మంగళవారం ఓ వీడియో రిలీజ్ చేసిన కవిత.. ఉదయం బ్యాంకులు తెరిచినప్పటి నుంచి కస్టమర్లను డీల్ చేయడంతో పాటు, బ్యాక్ ఎండ్ వర్క్, టార్గెట్లు, కరెన్సీ లెక్కలు చూసుకోవడంలో రోజంతా గడిచిపోతుందన్నారు. చాలా మంది బ్యాంకు ఉద్యోగులకు పని ఏమీ ఉండదనే అభిప్రాయంతో ఉన్నారని కానీ బ్యాంక్ బిజినెస్ అవర్స్ ముగిసిన తర్వాత కూడా ఉద్యోగులు బ్యాంకుల్లోనే ఉంటూ చాలామంది ఉద్యోగులు రాత్రి తొమ్మిది, పది గంటల వరకు కూడా పని చేయాల్సి వస్తుందన్నారు.ఇటీవల బ్యాంకింగ్ రంగంలో అనేక మార్పులు చోటు చేసుకున్నాయని ముఖ్యంగా గత పదేళ్లలో డిజిటల్ బ్యాంకింగ్, యూపీఐ లావాదేవీలు గణనీయంగా పెరగడం, ఏటీఎంలు అందుబాటులోకి రావడంతో ఖాతాదారులు శాఖలకు రావడం తగ్గిందని కవిత చెప్పారు. అయినప్పటికీ బ్యాంకు ఉద్యోగుల పనిభారం మాత్రం తగ్గడం లేదని అందువల్ల వారానికి ఐదు రోజుల పని దినాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఇది సాధ్యం కాని పక్షంలో బ్యాంకులు వారానికి ఏడు రోజులు రన్ చేస్తూ ప్రత్యామ్నాయంగా ఉద్యోగులకు షిఫ్ట్ విధానం తీసుకురావాలన్నారు. ప్రభుత్వం ప్రయోగాత్మకంగా అమలు చేస్తున్న వారానికి రెండు శనివారాలు సెలవులు కొనసాగుతున్నా ఎక్కడా ప్రొడక్టివిటీ తగ్గలేదని చెప్పారు.తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఈరోజు వేములవాడలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, జనజీవన స్రవంతిలో కలిసిన మాజీ మావోయిస్టులు ప్రజాసేవ చేసేందుకు తమ పార్టీలో చేరాలని ఆహ్వానించారు. వారి రాకతో తమ పార్టీ మరింత బలోపేతం అవుతుందని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు.పర్యటనలో భాగంగా, వేములవాడ రాజన్న ఆలయంలో జరుగుతున్న అభివృద్ధి పనులను కవిత పరిశీలించారు. ఆలయ పునర్నిర్మాణంలో కాంక్రీట్ వాడటాన్ని ఆమె తీవ్రంగా వ్యతిరేకించారు. ఆగమశాస్త్రం ప్రకారం కృష్ణశిలలతో నిర్మిస్తేనే ఆలయం వందల ఏళ్లపాటు నిలుస్తుందని, చారిత్రక వారసత్వాన్ని కాపాడాలని డిమాండ్ చేశారు. భక్తులు సమర్పించిన గోవులు సరైన మేత, నీరు లేక మరణిస్తున్నాయని, వాటికి కనీసం హిందూ సంప్రదాయం ప్రకారం అంత్యక్రియలు కూడా జరపడం లేదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.“అడవిని వదిలేసి వచ్చిన మాజీ మావోయిస్టులు ప్రజా జీవితంలోకి రండి.. మా పార్టీ మీకు మంచి ప్లాట్‌ఫామ్” అని కవిత పిలుపునిచ్చారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు అనుసంధానంగా సిరిసిల్ల-వేములవాడ ప్రాంతంలో సాగునీటి పనులు చేపట్టాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం దిశానిర్దేశం కోల్పోయిందని, అందుకే ప్రజలు తమలాంటి కొత్త పార్టీల వైపు చూస్తున్నారని విమర్శించారు. అంతకుముందు, ఆమె శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

స్థానిక సంస్థల్లో 34 శాతం బీసీ కోటా.. సుప్రీంకోర్టులో గెలుస్తాం

ఢిల్లీలో ఈరోజు న్యాయనిపుణులతో అచ్చెన్నాయుడు, అనగాని సత్య ప్రసాద్, పార్థసారథి, రామ్మోహన్ నాయుడు చర్చలు జరిపారు. అనంతరం మీడియాతో రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ వైసీపీపై తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. బీసీలంటే వైసీపీకి ఎందుకంత వ్యతిరేకత అని ప్రశ్నించారు. వారికి రిజర్వేషన్లు దక్కకుండా అడ్డుకునే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. 34 శాతం కోటాను పునరుద్ధరిస్తే బీసీలకు సుమారు 16,800 పదవులు దక్కుతాయని... ఇది రాజకీయ అంశం కాదని, సామాజిక న్యాయానికి సంబంధించిన విషయమని స్పష్టం చేశారు. కొన్ని రాష్ట్రాలు బీసీ రిజర్వేషన్లను తొమ్మిదో షెడ్యూల్‌లో చేర్చే మార్గాలను అన్వేషిస్తున్నాయని, ప్రభుత్వం కూడా సమస్యను జఠిలం చేయకుండా పరిష్కారం కోసం చూస్తోందని వివరించారు.మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ, గత వైసీపీ ప్రభుత్వం చట్టాన్ని సవరించకుండానే రిజర్వేషన్లను 34 శాతం నుంచి 24 శాతానికి ఎందుకు తగ్గించిందని నిలదీశారు. దీనివల్ల వేలాది మంది బీసీ నేతలు పదవులు కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. 1987లో టీడీపీనే బీసీలకు స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు కల్పించిందని, ఆ తర్వాత చంద్రబాబు హయాంలో దాన్ని 34 శాతానికి పెంచారని గుర్తుచేశారు. బీసీ రిజర్వేషన్ల కల్పన కోసం సుప్రీంకోర్టులో అవకాశం ఉంది కాబట్టే కోర్టుకు వచ్చామని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు అన్నారు. ఈరోజు (మంగళవారం) ఏపీ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్ల కల్పనపై న్యాయ నిపుణులతో కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు, ఏపీ మంత్రులు అనగాని సత్యప్రసాద్, అచ్చెన్నాయుడు, పార్థసారథి చర్చలు జరిపారు. అనంతరం కేంద్ర మంత్రి మాట్లాడుతూ... బీసీ రిజర్వేషన్లు షెడ్యూల్ 9లో చేర్చే అంశంపై అనేక రాష్ట్రాలు ప్రయత్నాలు చేస్తున్నాయన్నారు.

జల్ జీవన్ మిషన్ సభ.. పబ్లిసిటీ కోసమే

మంగళవారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. వైఎస్ జగన్ హయాంలోనే ఇంటింటికీ తాగునీరు, ఇళ్ల పట్టాల పంపిణీకి శ్రీకారం చుట్టారని.. గత ప్రభుత్వంలో పూర్తయిన పనులకు కూటమి ప్రభుత్వం క్రెడిట్ కొట్టేస్తోంది” అని రవీంద్రనాథ్ దుయ్యబట్టారు.“వైఎస్ జగన్ హయాంలో 5 నియోజకవర్గాల్లో నీటి ప్రాజెక్టులు పూర్తయ్యాయి. ప్రొద్దుటూరు మైలవరం రిజర్వాయర్ తాగునీటి ప్రాజెక్టులో 90 శాతానికి పైగా పనులు వైఎస్ జగన్ హయాంలోనే పూర్తయ్యాయి. ప్రొద్దుటూరు తాగునీటి ప్రాజెక్ట్ టెస్ట్ ట్రయల్స్ 2022లోనే విజయవంతం. 2022లోనే టెస్ట్ ట్రయల్స్ పూర్తయినట్లు మెగా ఇంజనీరింగ్ సంస్థ తెలిపింది” అని రవీంద్రనాథ్ రెడ్డి గుర్తు చేశారు.“ఉద్దానంలో రూ.700 కోట్లతో కిడ్నీ బాధితులకు సురక్షిత తాగునీటి శాశ్వత పరిష్కారం లభించిందన్న రవీంద్రనాథ్‌రెడ్డి.. వైఎస్ జగన్ ప్రభుత్వం 95.44 లక్షల ఇళ్లకు తాగునీటి వసతుల కల్పనకు చర్యలు చేపట్టిందన్నారు. ఉచిత ఇసుక పేరుతో కృష్ణా నదిని దోచుకుంటున్నారంటూ కూటమి ప్రభుత్వంపై ఆయన మండిపడ్డారు.

ప్రకృతి, ప్రజలు, ప్రగతి సమన్వయమే పవన్ కళ్యాణ్ విధానం

కమిటీ ఛైర్మన్ శ్రీ నాగబాబు గారు అన్నారు. ప్రకృతి, ప్రజల ఉపాధి, పర్యాటక అభివృద్ధిని సమన్వయం చేస్తూ రాష్ట్రంలో నగరవనాలు, ఎకో టూరిజం ప్రాజెక్టులు రూపుదిద్దుకుంటున్నాయని తెలిపారు. మంగళవారం (6-10-26) మంగళగిరిలోని ఉప ముఖ్యమంత్రి గారి క్యాంపు కార్యాలయంలో 6 నగరవనాలు, 3 ఎకో టూరిజం ప్రాజెక్టులను శ్రీ పవన్ కళ్యాణ్ గారు వర్చువల్ గా ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీ నాగబాబు గారు మాట్లాడుతూ “రాష్ట్రంలో ప్రారంభిస్తున్న నగరవనాలు, ఎకో టూరిజం ప్రాజెక్టులు ఆంధ్రప్రదేశ్‌లోని సహజ వైవిధ్యాన్ని ప్రతిబింబించేలా ఉన్నాయి. సముద్రతీరంలోని మడ అడవుల నుంచి నల్లమల అరణ్యాల వరకు, తూర్పు కనుమల నుంచి మారేడుమిల్లి కాఫీ తోటల వరకు, ఆధ్యాత్మిక క్షేత్రాల నుంచి పట్టణ ప్రాంతాల్లోని నగరవనాల వరకు ప్రకృతి, ప్రజలు, పర్యాటకాన్ని సమన్వయం చేస్తూ ఈ ప్రాజెక్టులు రూపుదిద్దుకున్నాయి. 304.60 హెక్టార్ల విస్తీర్ణంలో బాపట్ల, చీరాల, కోటప్పకొండ, వినుకొండ, పిడుగురాళ్ల, మాచర్లలో ఏర్పాటు చేసిన నగరవనాలు కేవలం పార్కులు, వాకింగ్ ట్రాక్‌లకే పరిమితం కాకుండా పట్టణ ప్రజలకు ఆరోగ్యకరమైన, ఆహ్లాదకరమైన జీవన వాతావరణాన్ని అందించే హరిత కేంద్రాలుగా రూపుదిద్దుకున్నాయి. వేగంగా విస్తరిస్తున్న పట్టణీకరణ మధ్య స్వచ్ఛమైన గాలి, పచ్చదనం, ప్రశాంతమైన వాతావరణాన్ని అందిస్తూ ప్రజలను ప్రకృతికి మరింత చేరువ చేస్తున్నాయి. అంతేకాకుండా, పట్టణ ప్రాంతాల్లో ప్రకృతితో ప్రజల అనుబంధాన్ని పెంపొందించడంతో పాటు, శారీరక, మానసిక ఆరోగ్యానికి అనుకూలమైన జీవన విధానాన్ని ప్రోత్సహించడంలో ఈ నగరవనాలు కీలకం.

డిమాండ్ పెరిగినా కోతలు లేవు

విద్యుత్ సరఫరా చేస్తున్నాయని వెల్లడించారు. పులిచింతల జలవిద్యుత్ ఉత్పత్తి కేంద్రాన్ని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డితో కలిసి భట్టి విక్రమార్క మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం, ఇప్పటివరకు జరిగిన ఉత్పత్తి వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. యూనిట్ కంట్రోల్ రూమ్‌ను పరిశీలించిన అనంతరం అధికారులు ఏర్పాటు చేసిన పవర్‌పాయింట్ ప్రజెంటేషన్‌ను తిలకించారు. అనంతరం మీడియాతో భట్టి విక్రమార్క మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని జలవిద్యుత్ ప్రాజెక్టులు పూర్తిస్థాయిలో విద్యుత్ ఉత్పత్తికి సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. ప్రాజెక్టుల యంత్రాలు, యూనిట్లు పూర్తి సామర్థ్యంతో పనిచేసే స్థితిలోనే ఉన్నాయని చెప్పారు. అవసరమైన స్థాయిలో నీటి లభ్యత లేకపోవడం వల్లే జలవిద్యుత్ ఉత్పత్తి తగ్గిందన్నారు. వర్షాభావ పరిస్థితులు, ఎండల తీవ్రత పెరగడం ఇందుకు ప్రధాన కారణాలని పేర్కొన్నారు. రాష్ట్రంలో విద్యుత్ డిమాండ్ భారీగా పెరిగినప్పటికీ గృహ వినియోగదారులకు 24 గంటలూ విద్యుత్ సరఫరా చేయాలన్న నిర్ణయానికి కట్టుబడి ఉన్నామని స్పష్టం చేశారు. ముఖ్యంగా రాత్రివేళల్లో పెరిగే విద్యుత్ డిమాండ్‌ను థర్మల్ పవర్ ద్వారా అధిగమిస్తున్నామని తెలిపారు. ప్రజలు విద్యుత్ సరఫరాపై ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. మనకంటే పెద్దదైన కర్ణాటకలో పీక్ విద్యుత్ డిమాండ్ సుమారు 20 వేల మెగావాట్లు ఉండగా తెలంగాణలోనూ ప్రస్తుతం అదే స్థాయికి చేరిందని తెలిపారు. ఏపీలో పీక్ డిమాండ్ సుమారు 12 వేల మెగావాట్లుగా ఉందన్నారు.

నీటి వినియోగంలో జాగ్రత్త అవసరం

రాబోయే రోజుల్లో వర్షాలు ఆశించిన స్థాయిలో లేకపోతే నీటి ఎద్దడి ఏర్పడే అవకాశం ఉందని నిపుణులు, శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారని తెలిపారు. తదుపరి వర్షాకాలం వరకు అందుబాటులో ఉన్న నీటిని మనుషులు, పశువులు, పక్షుల తాగునీటి అవసరాలకు జాగ్రత్తగా వినియోగించుకోవాలని సూచించారు. తాగునీటిని భవిష్యత్తు కోసం నిల్వ చేసుకోవడం సాధ్యం కాదని, ప్రతి ఒక్కరూ నీటిని పొదుపుగా వాడుకోవాలని కోరారు. విద్యుత్ రంగంలో నిరంతరం శ్రమిస్తున్న జెన్‌కో సిబ్బందికి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అభినందనలు తెలిపారు.రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 27 లక్షల మంది విద్యార్థులకు ఉదయాన్నే టిఫిన్ అందించే పథకానికి సంబంధించిన సెంట్రలైజ్డ్ కిచెన్ నిర్మాణ కార్యక్రమంలో పాల్గొన్నట్లు చెప్పారు. రాష్ట్రంలోని 105 నియోజకవర్గాల్లో ఒక్కో పాఠశాలకు రూ.200 కోట్ల చొప్పున కేటాయించి అత్యాధునిక సదుపాయాలతో పాఠశాలలను నిర్మిస్తున్నామని చెప్పారు. ఒకే ప్రాంగణంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, ఓసీ వర్గాలకు చెందిన సుమారు 2,600 మంది విద్యార్థులు అంతర్జాతీయ ప్రమాణాలతో విద్యనభ్యసించేలా వీటిని అత్యాధునిక సదుపాయాలతో తీర్చిదిద్దుతున్నామని వివరించారు. మునగాలలో విక్రమార్క, ఉత్తంకుమార్ రెడ్డిలకు కాంగ్రెస్ శ్రేణులు, అధికార యంత్రాంగం ఘనంగా స్వాగతం పలికారు. మునగాల హెలిప్యాడ్ నుంచి సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్ శంకుస్థాపన వరకు దాదాపు నాలుగు కిలోమీటర్లు 500 బైక్‌లతో భారీ ర్యాలీ నిర్వహించారు. రూ.9.6 కోట్లతో నిర్మించనున్న సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్‌కు భట్టి విక్రమార్క, ఉత్తంకుమార్ రెడ్డిలు శంకుస్థాపన చేశారు.డిండి ఎత్తిపోతల పథకానికి ఎక్కడి నుంచి నీళ్లు తరలించాలనే అంశంపై రాష్ట్ర సర్కారులో తీవ్ర అనిశ్చితి నెలకొంది. పాలమూరు--రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో భాగంగా నిర్మించిన ఏదుల రిజర్వాయర్ నుంచే డిండి ఎత్తిపోతల పథకానికి సైతం నీటిని తరలించడానికి అనుమతిస్తూ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక నీటిపారుదల శాఖ జీఓ 10 జారీ చేసింది. ఏదుల రిజర్వాయర్‌లో 436 మీటర్ల నీటిమట్టం నుంచి డిండి ఎత్తిపోతల పథకానికి నీటిని తరలించడానికి పనులు చేపట్టాలని అప్పట్లో సూచించింది. అయితే దీనిపై ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ప్రజాప్రతినిధుల నుంచి వ్యతిరేకత వ్యక్తం అయింది. డిండికి ఏదుల నుంచి కాకుండా నేరుగా శ్రీశైలం జలాశయం నుంచి నీళ్లను తరలించాలని సీఎంపై నేతలు ఒత్తిడి తెచ్చారు. ఈ మేరకు మహబూబ్‌నగర్ జిల్లా నీటిపారుదల శాఖ చీఫ్ ఇంజనీర్ ప్రభుత్వానికి తాజాగా ప్రతిపాదనలు పంపగా ఆ శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి తీవ్రంగా వ్యతిరేకించినట్లు చర్చ జరుగుతోంది. కాగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సోమవారం సాయంత్రం నుంచి రాత్రి వరకు ఎంసీఆర్ హెచ్‌ఆర్డీలోని బోధి పెవిలియన్‌లో మంత్రి ఉత్తమ్‌తో కలిసి ఈ అంశంపై సుదీర్ఘ సమీక్ష నిర్వహించారు.

100 కోట్ల ప్రయాణాలతో ‘స్త్రీ శక్తి’ చారిత్రాత్మక ఘనత

చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని ఆడబిడ్డల ఆదరణ, మాతృమూర్తుల ఆమోదంతోనే ఈ విజయం సాధ్యమైందని ఆయన అన్నారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, “గత ఏడాది ఆగస్టు 15న ప్రారంభమైన స్త్రీశక్తి పథకం, 100 కోట్లకు పైగా ఉచిత ప్రయాణాలను పూర్తి చేసుకోవడం ఎంతో గర్వకారణం. రోజుకు సగటున 24 లక్షల మంది మహిళలు ఈ సదుపాయాన్ని వినియోగించుకుంటున్నారంటే ఈ పథకం వారి జీవితాల్లో ఎంతగా భాగమైపోయిందో అర్థమవు తోంది” అని తెలిపారు.చదువుకునే విద్యార్థినులు, ఉద్యోగాలకు వెళ్లే మహిళలు, రోజువారీ ఉపాధి కోసం ప్రయాణించే వారికి ఉచిత బస్సు ప్రయాణం ఎంతో శక్తినిచ్చిందని చంద్రబాబు పేర్కొన్నారు. ప్రయాణ ఖర్చుల భారాన్ని తగ్గించి, తమ అవసరాల కోసం స్వేచ్ఛగా ప్రయాణించే భరోసాను ఈ పథకం అందిస్తోందన్నారు. ఇప్పటివరకు ఈ పథకం ద్వారా మహిళలు రూ.3,550 కోట్ల మేర ఆదా చేసుకున్నారని, ఇలా ఆదా అయిన ప్రతి రూపాయి వారి పిల్లల చదువుకు, కుటుంబ అవసరాలకు ఉపయోగపడాలన్నదే తమ ప్రభుత్వ ఆకాంక్ష అని ముఖ్యమంత్రి వివరించారు.ఈ చారిత్రాత్మక విజయాన్ని సాధ్యం చేసినందుకు రాష్ట్రంలోని మహిళలందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. అదేవిధంగా, పథకం విజయవంతం కావడంలో అహర్నిశలు కృషి చేసిన ఆర్టీసీ యాజమాన్యానికి, సిబ్బందికి చంద్రబాబు హృదయపూర్వక అభినందనలు తెలిపారు.2024 ఎన్నికల వేళ కూటమి ప్రభుత్వం ఇచ్చిన సూపర్ సిక్స్ హామీల్లో స్త్రీ శక్తి పథకం ముఖ్యమైనది. ఈ పథకాన్ని 2025 ఆగస్టు 15 నుంచి అమల్లోకి తెచ్చారు.‘స్త్రీశక్తి’ పథకం 100 కోట్ల ప్రయాణాలను చేరుకుందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు (xxx జవీ జష్ణుఅఒఖిఎఒఎబ ఛీఖిఅఒబ) పేర్కొన్నారు. ఈ సందర్భంగా మహిళ మణులకు శుభాకాంక్షలు తెలిపారు. మన ఆడబిడ్డల ఆదరణతో, మాతృమూర్తుల ఆమోదంతో ‘స్త్రీశక్తి’ పథకం చరిత్రాత్మక మైలురాయిని చేరుకుందని ఉద్ఘాటించారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా సీఎం పోస్టు పెట్టారు. గత ఏడాది ఆగస్ట్ 15వ తేదీన ప్రారంభమైన ‘స్త్రీశక్తి’ 100 కోట్లకు పైగా ఉచిత ప్రయాణాలు పూర్తి చేసుకోవడం ఎంతో గర్వకారణమని వ్యాఖ్యానించారు.రోజుకు సగటున 24 లక్షల మంది మహిళలు ఈ సదుపాయాన్ని వినియోగించుకుంటున్నారంటే.. ఈ పథకం రాష్ట్ర మహిళల జీవితాల్లో ఒక భాగమైపోయినట్లుగా అర్థమవుతోందని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. చదువుకునే విద్యార్థినికి, ఉద్యోగానికి వెళ్లే మహిళకు, రోజువారీ ఉపాధి కోసం ప్రయాణించే ఆడబిడ్డలకు ఉచిత బస్సు శక్తినిచ్చిందని ఉద్ఘాటించారు. ప్రయాణ ఖర్చుల భారాన్ని తగ్గించి, తమ అవసరాల కోసం స్వేచ్ఛగా ప్రయాణించే భరోసాను అందిస్తోందని చెప్పుకొచ్చారు.ఇప్పటికీ ఈ పథకం ద్వారా మహిళలు రూ.3550 కోట్ల మేర ఆదా చేసుకున్నారని ముఖ్యమంత్రి వివరించారు. ఇలా ఆదా అయిన ప్రతి రూపాయి వారి పిల్లల చదువుకు, కుటుంబ అవసరాలకు, భవిష్యత్తుకు ఉపయోగపడాలన్నదే తమ ఆకాంక్ష అని వ్యాఖ్యానించారు. ఈ పథకాన్ని ఆదరిస్తున్న మహిళలందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ చరిత్రాత్మక విజయాన్ని సాధ్యం చేయడంలో కృషి చేసిన ఆర్టీసీ యాజమాన్యానికి, సిబ్బందికి సీఎం చంద్రబాబు హృదయపూర్వక అభినందనలు చెప్పారు.

శభాష్ గాయత్రీ..

ద్వారకా తిరుమల నిత్యాన్నదాన కేంద్రంలో చేతులు లేని దివ్యాంగ భక్తుడికి అక్కడ పనిచేసే గాయత్రీ అనే మహిళ సిబ్బంది అన్నం తినిపించి ఆకలి తీర్చింది. ఈ విషయంపై ఎక్స్ వేదికగా సీఎం ఆమెను అభినందించారు.‘శభాష్ గాయత్రీ.! ద్వారకా తిరుమల నిత్యాన్నదాన కేంద్రంలో చేతులు లేని దివ్యాంగ భక్తుడికి అన్నం తినిపించి ఆకలి తీర్చిన మీ సహృదయానికి వందనాలు. ‘మానవ సేవే - మాధవ సేవ’ అని చాటి చెప్పిన మీ స్ఫూర్తి అభినందనీయం’ అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌తో భేటీ అనంతరం ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కూటమి సమన్వయ కమిటీ సభ్యులతో సమావేశమయ్యారు. టీడీపీ ఏపీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, మంత్రి నిమ్మల రామానాయుడు, ఇతర నాయకులతో ఆయన భేటీ అయ్యారు. ఈ సందర్భంగా కూటమి సమన్వయ కమిటీ సమావేశాల పురోగతిని సీఎం అడిగి తెలుసుకున్నారు. ఈ మేరకు నియోజకవర్గ, జిల్లా స్థాయిల్లో జరిగిన కూటమి సమావేశాల సారాంశాన్ని చంద్రబాబుకు పల్లా, నిమ్మల వివరించారు.ఈ సందర్భంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో జనసేన ఎమ్మెల్యేలు ఉన్న చోట ఛైర్మన్ పదవితో పాటు 50 శాతం కార్పొరేటర్ స్థానాలు ఆశిస్తున్నట్లు చంద్రబాబుకు సమన్వయ కమిటీ సభ్యులు పల్లా, నిమ్మల తెలిపారు. అలా చేయడం ద్వారా ఎమ్మెల్యే, మున్సిపల్ ఛైర్మన్ సమన్వయంతో పనిచేసే వెసులుబాటు ఉంటుందని ఆ పార్టీ నేతలు భావిస్తున్నట్లు పేర్కొన్నారు. అయితే, కూటమిలోని బీజేపీ ఆలోచన మాత్రం వేరుగా ఉందని టీడీపీ అధినేతకు తెలిపారు. తమ ఎమ్మెల్యే ఉన్న చోట నాయకత్వం ఎలాగూ ఉంటుంది కాబట్టి, వేరొక చోట ఛైర్మన్, కార్పొరేటర్ స్థానాలు కేటాయించాలన్నది బీజేపీ ప్రతిపాదనగా ఉందని వివరించారు.తద్వారా ఇతర ప్రాంతాల్లో తమ పార్టీ స్థానిక నాయకత్వం బలపడే అవకాశం ఉంటుందని బీజేపీ ఆలోచనగా ఉందన్నారు. నియోజకవర్గ, జిల్లా స్థాయిల్లో సమన్వయ కమిటీ సమావేశాలు పూర్తి కావడంతో నేడు, రేపు రాష్ట్ర స్థాయి సమావేశాలు నిర్వహించుకుంటామని వెల్లడించారు. రిజర్వేషన్లు ఇంకా ఖరారు కానందున అభ్యర్థుల పోటీపై రిజర్వేషన్లు తేలాకే తుది నిర్ణయం తీసుకోగలమని సీఎంకు చెప్పుకొచ్చారు. ఈ సందర్భంగా గత సార్వత్రిక ఎన్నికల్లో సాధించిన ఓట్ల శాతం కంటే ఎక్కువగా స్థానిక ఎన్నికల్లో సాధించాలని సమన్వయ కమిటీ సభ్యులకు చంద్రబాబు సూచించారు.ఈ మేరకు వారికి దిశానిర్దేశం చేశారు. క్షేత్రస్థాయిలో కూటమి నేతలు ఐక్యంగా అన్ని స్థానాలను కైవసం చేసుకోవాలని పేర్కొన్నారు.

ప్రకృతితో అనుసంధానం ద్వారా ప్రజలకు అనుభూతి, గిరిజన యువతకు ఉపాధి

కోటప్పకొండ ఆధ్యాత్మిక ప్రయాణం వరకు రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలకు పర్యాటక కళను తీసుకొచ్చేలా పని చేస్తున్నామని అన్నారు. రాష్ట్రంలో నూతనంగా నిర్మితమైన

ఎన్నికల వేళ సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక నిఘా!

సమస్యాత్మక గ్రామాల్లో 'పల్లె నిద్రలు' చేయాలి

ఎన్నికలకు ముందే సమస్యలను గుర్తించాలి

శాంతిభద్రతలకు పటిష్ట చర్యలు..!

బీట్ కానిస్టేబుళ్లు గ్రామాల్లో విస్తృత పర్యటనలు చేయాలి

కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్

గ్రామాలపై పోలీసుల నిఘా ముమ్మరం.. ప్రత్యేక యాక్షన్ ప్లాన్‌కు ఎస్పీ ఆదేశం



కర్నూలు క్రైమ్, అక్టోబర్ 06, (సీమకిరణం న్యూస్): రాబోయే ఎన్నికల నేపథ్యంలో సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక దృష్టి సారించి, నిరంతరం పర్యవేక్షణ కొనసాగించాలని కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ పోలీసు అధికారులను ఆదేశించారు. మంగళవారం కర్నూలు తాలూకా పోలీస్ స్టేషన్‌ను ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్‌లోని పలు రికార్డులను పరిశీలించి, కేసుల దర్యాప్తు, శాంతిభద్రతల పరిస్థితిపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. రాబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని కర్నూలు తాలూకా పరిధిలోని సమస్యాత్మక గ్రామాల పరిస్థితులపై తాలూకా సీఐ తేజ మూర్తిని ఎస్పీ వివరాలు అడిగి తెలుసుకున్నారు. సమస్యాత్మక గ్రామాలను నిరంతరం పర్యవేక్షిస్తూ, ఆయా ప్రాంతాలకు ప్రత్యేక యాక్షన్ ప్లాన్ రూపొందించాలని



ఆదేశించారు. శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. సమస్యాత్మక గ్రామాల్లో 'పల్లె నిద్రలు' నిర్వహించి గ్రామస్థులతో మమేకమై వారి సమస్యలను తెలుసుకోవాలని ఎస్పీ సూచించారు. బీట్ కానిస్టేబుళ్లు తరచుగా గ్రామాలను సందర్శిస్తూ స్థానిక పరిస్థితులను పర్యవేక్షించాలని ఆదేశించారు. గ్రామాల్లో ఏవైనా సమస్యలు, వివాదాలు లేదా శాంతిభద్రతలకు సంబంధించిన అంశాలు ఉంటే ముందుగానే గుర్తించాలని, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టాలని తెలిపారు. ప్రజలతో సత్సంబంధాలు కొనసాగిస్తూ, ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని పోలీసు సిబ్బందికి సూచించారు. ఈ తనిఖీలో కర్నూలు తాలూకా సీఐ తేజ మూర్తి, ఎస్సైలు రామాంజనేయులు, మోహన్ కిషోర్, మల్లికార్జునతో పాటు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

తాళం వేసిన ఇళ్లే టార్గెట్.. కర్నూలులో దొంగల ఆటకు చెక్!

మూడు రోజుల్లోనే కేసు ఛేదించిన నాల్గవ పట్టణ పోలీసులు

ఫ్లైఓవర్ వద్ద పోలీసుల వల.. ఇద్దరు నిందితులు అరెస్ట్

20 తులాల బంగారం రికవరీ.. పల్సర్ బైక్ స్వాధీనం

సీసీ కెమెరాలు, ప్రత్యేక బృందాల నిఘా.. చోరీ కేసులో వేగవంతమైన దర్యాప్తు



కర్నూలు క్రైమ్, అక్టోబర్ 06, (సీమకిరణం న్యూస్): కర్నూలు నాలుగో పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని కోడుమూరు రోడ్డులోని సీతారాంనగర్‌లో జరిగిన ఇంటి దొంగతనం కేసును పోలీసులు ఛేదించారు. ఈ కేసులో ఇద్దరిని అదుపులోకి తీసుకుని, వారి వద్ద నుంచి 20 తులాల బంగారు ఆభరణాలు, 30 తులాల వెండి ఆభరణాలతో పాటు దొంగతనానికి ఉపయోగించిన పల్సర్ మోటార్‌సైకిల్‌ను స్వాధీనం చేసుకున్నారు. సీతారాంనగర్‌లో ఆల్కలీస్ ఫ్యాక్టరీలో పనిచేస్తున్న రాఘవేంద్ర ఇంట్లో గత ఆదివారం మధ్యాహ్నం ఇంటి సభ్యులంతా షాపింగ్‌కు బయటకు వెళ్లారు. ఈ సమయంలో సుమారు మధ్యాహ్నం 3 గంటల నుంచి 5 గంటల





మధ్య గుర్తుతెలియని వ్యక్తులు ఇంటి తాళాలు పగులగొట్టి లోపలికి ప్రవేశించి బీరువాలో భద్రపరిచిన బంగారు, వెండి ఆభరణాలను అపహరించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు నాలుగో పట్టణ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. దర్యాప్తులో భాగంగా పోలీసులు పరిసర ప్రాంతాల్లోని సీసీటీవీ ఫుటేజీలను సేకరించి పరిశీలించారు. ఈ క్రమంలో బుధవారపేటకు చెందిన షాకీర్ తన కుమారుడు ఇంటికి తీసుకొచ్చిన కొంత బంగారు ఆభరణాలను పోలీసులకు



అప్పగించినట్లు తెలిపారు. అనంతరం షాకీర్ కుమారుడిని విచారించగా, తన స్నేహితుడు ఫైజన్‌తో పాటు మరో మైనర్ బాలుడితో కలిసి దొంగతనానికి పాల్పడినట్లు పోలీసులకు సమాచారం ఇచ్చినట్లు తెలిపారు. దీంతో పోలీసులు ఫైజన్‌తో పాటు మైనర్ బాలుడిని అదుపులోకి తీసుకుని విచారించగా, దొంగతనానికి పాల్పడినట్లు అంగీకరించినట్లు పోలీసులు తెలిపారు. వారి వద్ద నుంచి మొత్తం 20 తులాల బంగారు ఆభరణాలు, 30 తులాల వెండి ఆభరణాలను రికవరీ చేశారు. అలాగే దొంగతనానికి ఉపయోగించిన పల్సర్ మోటార్‌సైకిల్ ఆంధ్రా 39 శ 3314ను కూడా స్వాధీనం చేసుకున్నారు. నిందితులను మంగళవారం రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు.

పోలీసులను అభినందించిన డీఎస్పీ

కేసు ఛేదనలో కీలక సమాచారం అందించిన షాకీర్‌తో పాటు కేసు దర్యాప్తులో చురుకుగా వ్యవహరించిన సీఐ విక్రమ సింహ, ఎస్ఐ చంద్రశేఖర్, హెచ్‌సీ జీనస్, పీసీలు మురళి, సుబ్బరాయుడులను డీఎస్పీ రాఘవేంద్ర అభినందించారు..

విదేశీయుల బస పై పోలీసుల నిఘా

24 గంటల్లో ఫారం-సి తప్పనిసరి..!

విదేశీయుల బస వివరాలు తప్పని సరిగా ఆన్‌లైన్ లో నమోదు చేయాలి

24 గంటల్లోగా ఫారం-సి ద్వారా వివరాలు నమోదు చేయాలి

నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తప్పవు

కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్

కర్నూలు క్రైమ్, అక్టోబర్ 06, (సీమకిరణం న్యూస్) : జిల్లా పరిధిలో విద్య, వైద్యం, పర్యాటకం, వ్యాపారం లేదా ఇతర అవసరాల నిమిత్తం వచ్చే విదేశీయులకు వసతి కల్పించే హోటళ్లు, రిసార్టులు, గెస్ట్‌హౌస్‌లు, అద్దె ఇళ్లు, అపార్ట్‌మెంట్లు, ఆసుపత్రులు, హాస్టళ్లు, ఆశ్రమాలు, విద్యా సంస్థలు, ఇతర ప్రాంగణాల యజమానులు లేదా నిర్వాహకులు విదేశీయుల బస వివరాలను తప్పనిసరిగా ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ మంగళవారం తెలిపారు. ఇమ్మిగ్రేషన్, ఫారినర్స్ చట్ట నిబంధనల ప్రకారం విదేశీయుల రాక, బస, నిష్క్రమణకు సంబంధించిన వివరాలను బ్యూరో ఆఫ్ ఇమ్మిగ్రేషన్ పోర్టల్‌లోని ఫారం-సి ద్వారా పూర్తి



వివరాలతో 24 గంటల్లోగా ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని సూచించారు. అవసరమైన వివరాలను సంబంధిత ఎఫ్ఆర్ఆర్ఓ/ఎఫ్ఆర్ఓ కార్యాలయాలకు సమర్పించాల్సి ఉంటుందని తెలిపారు. విదేశీయుల బస వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయడంలో నిర్లక్ష్యం వహించినా, నిబంధనలను ఉల్లంఘించినా సంబంధిత యజమానులు లేదా బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు. నిబంధనల ప్రకారం క్రిమినల్ కేసులు నమోదు చేయడంతో పాటు జరిమానా, జైలు శిక్ష లేదా రెండూ విధించే అవకాశం ఉందని తెలిపారు. జిల్లాకు వచ్చే విదేశీయులు చెల్లుబాటయ్యే పాస్‌పోర్టు, వీసా కలిగి ఉండటంతో పాటు భారతదేశంలోని చట్టాలు, నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని ఎస్పీ స్పష్టం చేశారు. విదేశాల్లో స్థిరపడిన ఓసీఐ కార్డుదారులు భారతదేశంలో ఎన్నికల్లో పోటీ చేయడం, ఓటు వేయడం లేదా వ్యవసాయ భూములను కొనుగోలు చేయడం వంటి కార్యకలాపాలకు పాల్పడకూడదని తెలిపారు. తమ పరిసరాల్లో నివసిస్తున్న విదేశీయుల గురించి ఏదైనా అనుమానాస్పద సమాచారం ఉంటే స్థానిక ప్రజలు పోలీసులకు టెలిఫోన్ లేదా ఈ-మెయిల్ ద్వారా సమాచారం అందించాలని ఎస్పీ సూచించారు. విదేశీయులకు వసతి కల్పించే హోటళ్లు, సంస్థలు, ఇళ్లు, ఇతర ప్రాంగణాల యజమానులు, నిర్వాహకులు బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ సంబంధిత నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ కోరారు.

కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో హెచ్ఓడీల సమీక్ష సమావేశం

వైద్య సేవలకు అంతరాయం లేకుండా ముందస్తు చర్యలు

చేపట్టాలి: సూపరింటెండెంట్ డాక్టర్ కె. వెంకటేశ్వర్లు

కర్నూలు వైద్యం, అక్టోబర్ 06, (సీమకిరణం న్యూస్) : కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రి ధన్వంతరి హాల్‌లో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె. వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో అన్ని విభాగాల హెచ్ఓడీలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో వైద్య సేవలు, సిబ్బంది నిర్వహణ, రోగులకు అందుతున్న సేవలు తదితర అంశాలపై ఆయన సమీక్షించి పలు కీలక సూచనలు చేశారు. కాంట్రాక్ట్ ఉద్యోగులు సమ్మెకు వెళ్లే పరిస్థితి ఉన్నందున క్యాజువాలిటీతో పాటు అన్ని విభాగాల్లో వైద్య సేవలకు ఎలాంటి అంతరాయం కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని హెచ్ఓడీలను ఆదేశించారు. రోగికి అవసరం లేకపోయినా ఎక్స్‌రే, స్కానింగ్, ఎంఆర్ఐ తదితర పరీక్షలను సూచించరాదని, వైద్యపరంగా అవసరమైన పరీక్షలను మాత్రమే రాయాలని వైద్యులకు సూచించారు. క్యాజువాలిటీ, ఏఎంసీ, ఆర్‌బీసీయూ విభాగాల్లో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా



సంబంధిత హెచ్ఓడీలు ప్రత్యేకంగా పర్యవేక్షించాలని, పీజీ విద్యార్థులు, ఇంటర్న్‌ల సేవలను సమర్థవంతంగా వినియోగించుకోవాలని తెలిపారు. రాష్ట్ర ట్రామా రిజిస్ట్రీ కోసం కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రి ఎంపిక కావడం గర్వకారణమని, దీనికి అనుగుణంగా ట్రామా సేవలను మరింత మెరుగుపరచాలని డాక్టర్ కె. వెంకటేశ్వర్లు సూచించారు. అన్ని విభాగాల్లో హెడ్ నర్సులు, స్టాఫ్ నర్సులు, విద్యార్థుల కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని నర్సింగ్ సూపరింటెండెంట్‌ను ఆదేశించారు. రాత్రి వేళల్లో అన్ని విభాగాల్లో సిబ్బంది విధుల్లో ఉన్నారా లేదా అనే అంశాన్ని హెచ్ఓడీలు నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు.



ఎన్టీఆర్ వైద్య సేవలకు సంబంధించిన కేసుల నిర్వహణ గతంతో పోలిస్తే మరింత మెరుగుపడటం అభినందనీయమని ఆయన హర్షం వ్యక్తం చేశారు. అక్టోబర్ నెల మొత్తం బ్రెస్ట్ క్యాన్సర్‌కు సంబంధించిన పరీక్షలు, అవగాహన కార్యక్రమాలను సర్జరీ ప్రొఫెసర్ డాక్టర్ మాధవి శ్యామల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేలా విస్తృతంగా అవగాహన కల్పించాలని సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో ఆసుపత్రి సూపరింటెండెంట్‌తో పాటు హాస్పిటల్ అడ్మినిస్ట్రేషన్ అధికారులు, వివిధ విభాగాల హెచ్ఓడీలు తదితరులు పాల్గొన్నారు.

స్మశానాన్ని అక్రమించారని ఆర్డీవో,తహసిల్దార్ కు ఫిర్యాదు..





నెల్లూరు,ఆత్మకూరు అక్టోబర్ 6 (సీమ కిరణం న్యూస్): ఆత్మకూరు మండలం మహిమలూరు గ్రామంలోని స్మశానాన్ని కొందరు ఆక్రమించుకుంటున్నారని గ్రామానికి చెందిన చాకలి, ముదిరాజు, బలిజ, మంగలి కుటుంబాలకు చెందిన సుమారు 250 మంది ఆత్మకూరు ఆర్డీవో,తహసిల్దార్ లకు కలిసి మంగళవారం వినతి పత్రాలు అందజేశారు. 1999లో తమకు గ్రామంలోని 575/2ఆ,2ది సర్వేనెంబర్ల లోని నాలుగున్నర ఎకరాల భూమిని గ్రామంలోని బలిజ, ముదురాజు, చాకలి, మంగలి కులాలకు చెందిన 300 కుటుంబాలకు స్మశానానికి కేటాయించారని ఇటీవల కొందరు స్మశానంలోని కొంత స్థలాన్ని ఆక్రమించి స్వాధీన పరుచుకున్నారని దీనిపై విచారణ చేపట్టి తమకు న్యాయం చేయాలని ఆత్మకూరు ఆర్డీవో బి.పావని కు, తహసిల్దార్ పద్మజాకుమారి లకు వినతి పత్రాలు అందించామని వారన్నారు. అనంతరం గ్రామస్తులు మాట్లాడుతూ స్మశానానికి కేటాయించిన స్థలంలో కొందరు ఉద్దేశపూర్వకంగా ఆక్రమించుకుంటూ వారి స్వప్రయోజనాలకు ఉపయోగించుకుంటున్నారని ఈ స్మశానాన్ని తమ గ్రామంలోని నాలుగు కులస్తులు ఉపయోగించే స్మశానమని దీనిని హద్దులు ఏర్పాటు చేసి ప్రహరీ నిర్మించి తమకు కేటాయించాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన వేణు, రమణయ్య, పుల్లయ్య, వెంకటేశ్వర్లు, హరి ఇతర గ్రామస్తులు పాల్గొన్నారు.

వైసీపీకి గుడ్‌బై టీడీపీలోకి 30 కుటుంబాలు

ఎమ్మెల్యే కోట్ల సమక్షంలో టీడీపీ కండువాలు కప్పుకుని చేరిక







ప్యాపిలి, అక్టోబర్ 6 (సీమ కిరణం న్యూస్): ప్యాపిలి మండలం నేరేడుచెర్ల గ్రామంలో వైసీపీకి చెందిన సుమారు 30 కుటుంబాలు టీడీపీలో చేరారు. నేరేడుచర్ల టీడీపీ నాయకులు లాల్‌రెడ్డి ఆధ్వర్యంలో వైసీపీకి చెందిన కుటుంబాలు టీడీపీ తీర్థం పుచ్చుకున్నాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోట్ల జయ సూర్యప్రకాశ్ రెడ్డి వారికి టీడీపీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే అభినందనలు తెలిపారు. గ్రామంలో టీడీపీని మరింత బలోపేతం చేసేందుకు నాయకులు, కార్యకర్తలు సమష్టిగా పనిచేయాలని సూచించారు. టీడీపీ ప్రభుత్వంలో చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని ఎమ్మెల్యే కోట్ల పేర్కొన్నారు. గ్రామాల్లో ప్రజలకు అందుతున్న ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. నేరేడుచెర్ల గ్రామానికి చెందిన సుమారు 30 కుటుంబాలు టీడీపీలో చేరడంతో గ్రామంలో పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం నెలకొంది. పార్టీలో చేరిన వారు టీడీపీ బలోపేతానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు లక్క సాగరం లక్ష్మిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎద్దులదొడ్డి ప్రభాకర్ రెడ్డి, సీమ సుధాకర్ రెడ్డి, కుందూరు శ్రీనివాసులు, మాల్రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, విద్యా కమిటీ చైర్మన్ షేక్ మదర్ వలి, షేక్ షేక్ష , మాబు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు, పార్టీలో చేరిన కుటుంబాల సభ్యులు పాల్గొన్నారు.

పౌష్టికాహారంతోనే తల్లీబిడ్డల ఆరోగ్యం

సిడిపిఓ శంషాద్ బేగం



ప్యాపిలి, అక్టోబర్ 6 (సీమ కిరణం న్యూస్): ప్యాపిలి పదప అంగన్వాడీ కేంద్రంలో అంగన్వాడీ ఉత్సవంతో పాటు 9వ జాతీయ పోషణ మాసం కార్యక్రమాన్ని సీడీపీఓ శంషాద్ బేగం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారం ప్రాధాన్యతపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సీడీపీఓ మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలు ప్రతిరోజూ వివిధ రకాల పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాలతో పాటు ఆకుకూరలు, కాయగూరలు, పండ్లు తీసుకోవాలని సూచించారు. వారు తీసుకునే ఆహారం అన్ని రకాల పోషకాలు అందేలా 'కలర్‌ఫుల్ ప్లేట్'గా ఉండాలని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న పౌష్టికాహారాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఉత్తమ లబ్ధిదారులకు సన్మానించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు లక్ష్మీనారాయణమ్మ, ఈశ్వరమ్మ, అంగన్వాడీ కార్యకర్తలు, గర్భిణులు, బాలింతలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రికి మెడికవర్ చేయూత

కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి మూడు సక్షన్ ఆపరేటర్లు విరాళం

మూడు సక్షన్ ఆపరేటర్లు అందజేత



కర్నూలు వైద్యం, అక్టోబర్ 06, (సీమకిరణం న్యూస్) : కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి మెడికవర్ హాస్పిటల్ యాజమాన్యం మూడు సక్షన్ ఆపరేటర్లను విరాళంగా అందజేసింది. ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె. వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఆసుపత్రి అవసరాల కోసం ఈ పరికరాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధికి, రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రైవేట్ ఆసుపత్రులు, సంస్థలు సహకరించడం అభినందనీయమన్నారు. ఆసుపత్రి అవసరాలకు అనుగుణంగా అందించిన పరికరాలు రోగులకు మెరుగైన సేవలు అందించడంలో ఉపయోగపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె. వెంకటేశ్వర్లుతో పాటు ఆర్ఎంఓ డాక్టర్ వెంకట రమణ, మెడికవర్ హాస్పిటల్ క్లస్టర్ హెడ్ మహేశ్వర్ రెడ్డి, మెడికవర్ హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలంటూ విఆర్ఏ ల నిరసన .....

తహసిల్దార్ కు వినతి పత్రం...





నెల్లూరు, ఆత్మకూరు,ఏఎస్ పేట అక్టోబర్ 6 (సీమ కిరణం న్యూస్) : ప్రభుత్వం తమ న్యాయపరమైన సమస్యలు పరిష్కరించాలంటూ ఏఎస్ పేట మండల వీఆర్వోల సంఘం రాష్ట్ర వీఆర్ఏ ల సంఘం పిలుపుమేరకు తమ నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు ఈ సందర్భంగా తహసీల్దార్ వెంకటేశ్వర్లుకు సమ్మె నోటీసుతోపాటు తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందజేసి తమ డిమాండ్లను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. ఈ సందర్భంగా ఆ సంఘ నాయకులు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్లోని 13 జిల్లాలలో 20వేల మందికి పైగా రెవిన్యూ గ్రామ సహాయకులు వీఆర్ఏలుగా విధులు నిర్వహిస్తూ కేవలం 10,500 మాత్రమే జీతం తీసుకుంటున్నామని ఆ చాలి చాలని జీతంతో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటూ అయినప్పటికీ తమ విధులు నిర్వహిస్తున్నామని ప్రభుత్వం తమ పనితనాన్ని గుర్తించి పే స్కేలు అందజేయాలని వారు డిమాండ్ చేశారు. అలాగే ఎలాంటి షరతులు లేకుండా అర్హత ఉన్న వీఆర్ఏలకు వీఆర్వోలుగా పదోన్నతి కల్పించాలన్నారు. నామినీలుగా పనిచేస్తున్న వారికి విఆర్ఏలుగా గుర్తించాలన్నారు. ప్రభుత్వం స్పందించి తమ న్యాయపరమైన డిమాండ్లను పరిష్కరించాలని లేనిపక్షంలో తమ పోరాటాన్ని సమ్మెను ఇలాగే కొనసాగిస్తామని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. తహసిల్దార్ కార్యాలయం ఎదుట తమ నిరసన తెలుపుతూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో వీఆర్ఏల సంఘ జిల్లా ఉపాధ్యక్షుడు షేక్ అమీర్, సంగం మండల కార్యదర్శి టి రాజేష్, ఏఎస్ పేట మండల వీఆర్ఏల సంఘ అధ్యక్షుడు జి రామకృష్ణ, కార్యదర్శి సునీల్ కుమార్, ఉపాధ్యక్షుడు వెంకటరమణ, కే లక్ష్మీ, డి ధనలక్ష్మి మండలంలోని అందరూ వీఆర్ఏలు పాల్గొన్నారు.

RAC అంటే ఏమిటి? రైలు ప్రయాణంలో సీటు గ్యారెంటీ ఉంటుందా?



×అసఱుఅ ఘఅశ్రీఝఎం: ఌాజ టికెట్ కలిగిన ప్రయాణికుడు తప్పకుండా రైలు ఎక్కి ప్రయాణించవచ్చు. సైడ్ లోయర్ బెర్త్ (ఌఅసవ ఌశీఘవతీ దీవతీష్ట్ర) ఒక్కదానిని ఇద్దరు ఌాజ ప్రయాణికులకు పంచుకోవడానికి కేటాయిస్తారు. అయితే మొదటి దశలో పడుకోవడానికి పూర్తి బెర్త్ గ్యారెంటీ ఉండదు. భారతీయ రైల్వేలో టికెట్ బుక్ చేసుకునేటప్పుడు ఌాజ అనే పదం ఎదురవుతుంటుంది. అసలు ఌాజ టికెట్ ఉన్నవారు రైలు ఎక్కవచ్చా? పూర్తి బెర్త్ దొరుకుతుందా లేదా? అనే సందేహాలకు రైల్వే అధికారులు స్పష్టతనిచ్చారు.

ఌాజ అంటే ఏమిటి?

ఌాజ అంటే 'రిజర్వేషన్ ఎగైనెస్ట్ క్యాన్సిలేషన్' (=వంవతీఙఘ్ఱశీఅ ఌాస్ఝుఅఅర్ ఙుఅఎవశ్రీశ్రీఘ్ఱశీఅ). ఒక రైలులో కన్ఫర్మ్‌డ్ బెర్త్‌లన్నీ పూర్తయిన తర్వాత, పరిమిత సంఖ్యలో ప్రయాణికులకు కూర్చోవడానికి సీటు కేటాయించే పద్ధతి ఇది.

సీటు పొందే అవకాశం ఉంటుందా?

ఌాజ టికెట్ కలిగిన ప్రయాణికుడు తప్పకుండా రైలు ఎక్కి ప్రయాణించవచ్చు. సైడ్ లోయర్ బెర్త్ (ఌఅసవ ఌశీఘవతీ దీవతీష్ట్ర) ఒక్కదానిని ఇద్దరు ఌాజ ప్రయాణికులకు పంచుకోవడానికి కేటాయిస్తారు. అయితే మొదటి దశలో పడుకోవడానికి పూర్తి బెర్త్ గ్యారెంటీ ఉండదు.

ఌాజ టికెట్ కన్ఫర్మ్ అవుతుందా?

సీట్లు ఖాళీ అయ్యే దానిని బట్టి ఆర్ఏసీ టికెట్ కన్ఫర్మ్‌డ్ (జచీఖీ)గా మారే అవకాశం ఉంటుంది. కన్ఫర్మ్ అయిన ప్రయాణికులు ఎవరైనా టికెట్ క్యాన్సిల్ చేసుకుంటే, వారి స్థానంలో ఌాజ ఉన్నవారి హోదా మెరుగుపడుతుంది. ఉదాహరణకు బుకింగ్ సమయంలో ఆర్ఏసీ 25 ఉంటే అది ప్రయాణ సమయానికి ఌాజ 10, ఌాజ 2 లేదా పూర్తిగా జచీఖీ (కన్ఫర్మ్) అయ్యే అవకాశం ఉంది. టికెట్ పూర్తిగా కన్ఫర్మ్ అయితే ప్రయాణికుడికి ఒక పూర్తి బెర్త్ కేటాయిస్తారు.

చార్ట్ సిద్ధమయ్యాక కూడా ఌాజ ఉంటే ఏం జరుగుతుంది?

ఫైనల్ రిజర్వేషన్ చార్ట్ తయారైన తర్వాత కూడా టికెట్ ఆర్ఏసీ స్టేటస్‌లోనే ఉంటే ప్రయాణికుడు అదే టికెట్‌తో రైలులో ప్రయాణించవచ్చు. ప్రయాణంలో ఇద్దరు ప్రయాణికులు ఒకే బెర్త్‌ను కూర్చోవడానికి పంచుకోవాల్సి ఉంటుంది. అయితే చార్ట్ తయారైన తర్వాత మాత్రమే ఆర్ఏసీలో ఏ బెస్త్ అనేది తెలుస్తుంది. కన్ఫర్మ్ టికెట్ ఉన్న ప్రయాణికుడు రైలు ఎక్కకపోతే లేదా మధ్యలో దిగిపోతే, రైలులోని ఱజు (రైల్వే చెకింగ్ సిబ్బంది) సీనియారిటీ ఆధారంగా ఆ ఖాళీ బెర్త్‌ను ఌాజ ప్రయాణికుడికి కేటాయిస్తారు.

జచీఖీ ఙం ఌాజ ఙం ఔఱ్‌శ్రీఱర్ (తేడాలు ఏమిటి?)

జచీఖీ (జశీఅటఱతీఎవస)- మీ టికెట్ కన్ఫర్మ్ అయినట్లు అర్థం. మీకు పూర్తి బెర్త్ లభించినట్లు. ఌాజ అంటే రిజర్వేషన్ ఎగైనెస్ట్ క్యాన్సిలేషన్. కూర్చోవడానికి సీటు ఉంటుంది. ఔ (ఔఱ్‌ఱఅస్త్ర ఌఱర్) -- మీ బుకింగ్ వెయిటింగ్ లిస్ట్‌లో ఉన్నట్లు. ఇక మీకు సీటు కేటాయించలేదని అర్థం. చార్ట్ పూర్తయ్యాక కూడా వెయిటింగ్ లిస్ట్‌లోనే ఉంటే (ఇ-టికెట్ అయితే) ప్రయాణించేందుకు అనుమతి ఉండదు.

బంగారం ధరల్లో మళ్లీ మార్పు.. 10 గ్రాముల రేటు ఎంతో తెలుసా?

+శీశ్రీస ఘ్ఱవ ఎశీఱుఎ: అక్టోబర్ 6న బంగారం ధరల్లో స్వల్ప మార్పు చోటుచేసుకుంది. 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం రూ.1,49,170, 22 క్యారెట్ల ధర రూ.1,36,740గా ఉంది. హైదరాబాద్ సహా ప్రధాన నగరాల్లో తాజా గోల్డ్, సిల్వర్ రేట్లు ఇలా ఉన్నాయి. బంగారం ధరల్లో ఊహించని మార్పులు చోటుచేసుకుంటున్నాయి.. బులియన్ మార్కెట్ లో ఒక్కోసారి ధర పెరిగితే.. మరికొన్ని సార్లు తగ్గుతుంటాయి.. అమెరికా-ఇరాన్ యుద్ధం, రష్యా-ఉక్రెయిన్ మధ్య ఉద్రిక్తతలు.. ఇలా అంతర్జాతీయ పరిస్థితులు మార్కెట్ ధరలపై ప్రభావం చూపుతుంటాయి. కాగా.. ఇటీవల కాస్త తగ్గి ఊరటనిచ్చిన బంగారం ధరలు మళ్లీ పెరిగాయి.. ఆ తర్వాత స్థిరంగా కొనసాగుతున్నాయి. పలు వెబ్‌సైట్లలో నమోదైన ధరల ఆధారంగా మంగళవారం అక్టోబర్ 6 ఉదయం 6 గంటల వరకు దేశీయంగా బంగారం, వెండి ధరలు ఈ కింది విధంగా ఉన్నాయి.

24 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధరపై రూ10 మేర తగ్గి.. రూ.1,49,170 గా ఉంది.

22 క్యారెట్ల పసిడి 10 గ్రాముల ధర 10 తగ్గి.. రూ.1,36,740 గా ఉంది.

వెండి కిలో ధరపై రూ.100 మేర తగ్గి.. రూ.2,34,900 లుగా కొనసాగుతోంది.

అయితే.. ప్రాంతాల వారీగా బంగారం, వెండి ధరల్లో వ్యాత్యాసం ఉంటుంది.

ప్రధాన నగరాల్లో ధరలు..



హైదరాబాద్‌లో 24 క్యారెట్ల పసిడి 10 గ్రాముల ధర రూ.1,49,170, 22 క్యారెట్ల ధర రూ.1,36,740 గా ఉంది. వెండి కిలో ధర రూ.2,44,900 ఉంది.

విజయవాడలో 24 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధర రూ.1,49,170 ఉండగా.. 22 క్యారెట్ల ధర రూ.1,36,740 గా ఉంది. వెండి కిలో ధర రూ.2,44,900 ఉంది.

ఢిల్లీలో 24 క్యారెట్ల గోల్డ్ 10 గ్రాముల ధర రూ.1,49,320, 22 క్యారెట్ల ధర రూ.1,36,890 గా ఉంది. వెండి కిలో ధర రూ.2,34,900 ఉంది.

ముంబైలో 24 క్యారెట్ల బంగారం పది గ్రాముల ధర రూ.1,49,170, 22 క్యారెట్ల ధర రూ.1,36,740 గా ఉంది. వెండి కిలో ధర రూ.234,900 లుగా ఉంది.

చెన్నైలో 24 క్యారెట్ల బంగారం పది గ్రాముల ధర రూ.1,49,170, 22 క్యారెట్ల ధర రూ.1,36,740 ఉంది. వెండి కిలో ధర రూ.2,44,900 ఉంది.

బెంగళూరులో 24 క్యారెట్ల గోల్డ్ 10 గ్రా ధర రూ.1,49,170, 22 క్యారెట్ల ధర రూ.1,36,740 ఉంది. వెండి కిలో ధర రూ.2,34,900 లుగా ఉంది.

కాగా.. బంగారం, వెండి ధరలు అన్ని నగరాల్లో ఒకే విధంగా ఉండవు.. స్థానిక డిమాండ్, సరఫరా, అలాగే రాష్ట్ర పన్నులు, తదితర అంశాల ప్రకారం ఎప్పటికప్పుడు మారుతుంటాయి.. అందుకే అన్ని ప్రధాన నగరాల్లో కూడా ధరల్లో వ్యత్యాసాలు ఉంటాయి. ఒకవేళ మీకు బంగారం, వెండి ధరల లేటెస్ట్ అప్‌డేట్ గురించి తెలుసుకోవాలంటే ఈ మొబైల్ నెంబర్‌కు 8955664433కు మిస్డ్ కాల్ ఇవ్వవచ్చు.

ఇందులో దాస్తే మీ డబ్బు డబుల్ అవ్వడం ఖాయం.. రూ.10 లక్షలకు రూ.20 లక్షలు..!



గత కొన్ని దశాబ్దాలుగా పెట్టుబడిదారులు ఈ పథకం ప్రయోజనాన్ని పొందుతున్నారు. ఇందులోని అతిపెద్ద విశేషం ఏమిటంటే, ఎవరైనా ఇక్కడ లక్ష రూపాయలు పెడితే, కాలపరిమితి ముగిసే నాటికి అది 2 లక్షలు అవుతుంది. ఎవరైనా 10 లక్షలు పెడితే. మీరు స్టాక్ మార్కెట్ అస్థిరతను భరించాల్సిన అవసరం లేదు. ప్రభుత్వం మీకు రెట్టింపు ఆదాయ పథకాన్ని అందిస్తోంది. దీనిలో మీరు 10 లక్షల రూపాయలు పెట్టుబడి పెడితే, కాలపరిమితి ముగిసే నాటికి మీకు 20 లక్షలు తిరిగి వస్తాయి. మీరు ఈ పథకంలో కేవలం 10 సంవత్సరాల నుండే పెట్టుబడి పెట్టవచ్చు. ప్రారంభంలో ఈ పథకాన్ని కేవలం రైతుల కోసం మాత్రమే ప్రారంభించినప్పటికీ, ఆ తర్వాత ఈ చిన్న పొదుపు పథకం ప్రయోజనాలు సమాజంలోని అనేక వర్గాలకు చేరాయి.

ఏ పథకంలో డబ్బు రెట్టింపు అవుతుంది?

ఈ ప్రభుత్వ పథకం పేరు కిసాన్ వికాస్ పత్ర. గత కొన్ని దశాబ్దాలుగా పెట్టుబడిదారులు ఈ పథకం ప్రయోజనాన్ని పొందుతున్నారు. ఇందులోని అతిపెద్ద విశేషం ఏమిటంటే, ఎవరైనా ఇక్కడ లక్ష రూపాయలు పెడితే, కాలపరిమితి ముగిసే నాటికి అది 2 లక్షలు అవుతుంది. ఎవరైనా 10 లక్షలు పెడితే, ఆ నిధి 20 లక్షలకు చేరుకుంటుంది. ఇది తపాలా కార్యాలయం ప్రభుత్వ పథకం. రైతుల పొదుపును దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం 1988లో ఈ పథకాన్ని తీసుకువచ్చింది. ప్రస్తుతం రైతులే కాకుండా సమాజంలోని ఇతరులు కూడా ఈ పథకం ప్రయోజనాన్ని పొందుతున్నారు. ఈ పథకంలో మీరు ఒకేసారి పెద్ద మొత్తంలో డబ్బును జమ చేయాల్సి ఉంటుంది. అందుకు కనీస మొత్తాన్ని రూ.1000 నుంచి డిపాజిట్ చేసుకోవచ్చు. అయితే డబ్బు జమ చేయడానికి ప్రభుత్వం ఎలాంటి గరిష్ట పరిమితిని నిర్దేశించలేదు. ఈ పథకంలో ప్రతి నెలా డబ్బు జమ చేయడంలో ఎలాంటి సమస్య లేదు. మీరు కావాలనుకుంటే ఇక్కడ ఒకేసారి రూ.10 లక్షల వరకు జమ చేయవచ్చు.

డబ్బు ఎలా రెట్టింపు:

ప్రభుత్వం ఈ పథకం కాలపరిమితిని 115 నెలలుగా నిర్ణయించింది. అంటే 9 సంవత్సరాల 7 నెలల తర్వాత, మీరు జమ చేసిన మొత్తం డబ్బు రెట్టింపు అవుతుంది. ఆ సందర్భంలో మీకు ఫిక్స్‌డ్ డిపాజిట్‌పై 7.5 శాతం వడ్డీ లభిస్తుంది. ఒక విషయం గుర్తుంచుకోండి ప్రభుత్వం తర్వాత ఈ వడ్డీ రేటును మార్చినా కూడా మీకు ఎలాంటి ఇబ్బంది ఉండదు. ఎందుకంటే, మీరు ఈ పథకంలో ఏ వడ్డీ రేటుతో డబ్బు జమ చేస్తారో, కాలపరిమితి ముగిసే నాటికి కూడా మీకు అదే వడ్డీ రేటు లభిస్తుంది. ఇక్కడ వడ్డీ రేటును స్థిరంగా ఉంచారు.

కిసాన్ వికాస్ పత్ర కోసం ఎవరు దరఖాస్తు చేసుకోవచ్చు?

10-18 సంవత్సరాల వయస్సు గల పౌరులు కూడా ఈ పథకంలో డబ్బును పెట్టుబడి పెట్టవచ్చు. అయితే, పిల్లలకు 18 సంవత్సరాలు నిండే వరకు ఈ పథకం యొక్క బాధ్యత సంరక్షకుడిపై ఉంటుంది. గుర్తుంచుకోండి, కొన్ని సందర్భాల్లో, పథకంలో డబ్బు ఉంచిన 2 సంవత్సరాల 6 నెలల తర్వాత ఈ ఖాతాను మూసివేయవచ్చు. అయితే, మెచ్యూరిటీ కాలం పూర్తికాకముందే మీరు డబ్బును విత్‌డ్రా చేస్తే, మీ వడ్డీ ప్రభావితం అవుతుంది.

రూ. 4 లక్షల బడ్జెట్‌లో బెస్ట్ కారు కావాలా? మైలేజ్‌తో రికార్డు సృష్టిస్తున్న కారు ఇదే!

మారుతి సుజుకి ఆల్టో కె10 మధ్యతరగతి కుటుంబాల అవసరాలకు తగినట్లుగా రూపొందించారు. దీని కాంపాక్ట్ పరిమాణం వల్ల ఇరుకైన వీధుల్లో, రద్దీగా ఉండే ట్రాఫిక్‌లో దీనిని నడపడం, పార్క్ చేయడం సులభం. మారుతి సుజుకి రీసేల్ విలువ, దేశవ్యాప్తంగా.. ఝీతీబ్ఱ ఌబఓబఎఱ: మన దేశంలో ప్రజలు ఎల్లప్పుడూ అధిక మైలేజీని ఇచ్చే, అదే సమయంలో బడ్జెట్‌కు అనుకూలమైన వాహనం కోసం చూస్తుంటారు. అద్భుతమైన మైలేజీనిచ్చే కార్ల గురించి మాట్లాడినప్పుడల్లా, మనకు మొదటగా మారుతి సుజుకి కార్లే గుర్తుకు వస్తాయి. అంతేకాకుండా, ఈ కంపెనీ వాహనాలు చాలా సరసమైన ధరలలో కూడా లభిస్తాయి. మధ్యతరగతి కుటుంబాలకు ఈ కంపెనీ కార్లు చాలా అనువైనవి. అయితే ఇందులో లీటరుకు 33 కిలోమీటర్ల మైలేజీని అందించే కారు గురించి తెలుసుకుందాం. అత్యాధునిక ఫీచర్లు, తక్కువ నిర్వహణ ఖర్చులు, మారుతి పటిష్టమైన సర్వీస్ నెట్‌వర్క్ దీనిని డబ్బుకు తగిన విలువనిచ్చే ఒక అద్భుతమైన ఉత్పత్తిగా నిలుపుతున్నాయి.

బెస్ట్ మైలేజీ:

మంచి మైలేజీ ఇచ్చేది మారుతి సుజుకి ఆల్టో ఖ10. ఇది 1.0-లీటర్ ఖ-సిరీస్ డ్యూయల్ జెట్, డ్యూయల్ ఎఱు ఇంజన్‌తో పనిచేస్తుంది. ఇది శుద్ధమైన, శక్తివంతమైన పనితీరును అందిస్తుంది. పెట్రోల్ మోడ్‌లో, ఈ కారు సుమారుగా లీటరుకు 24.9 కిలోమీటర్ల మైలేజీని ఇస్తుంది. దీని ఌ-జచీ+ వేరియంట్ కిలోగ్రాముకు 33.85 కిలోమీటర్ల వరకు అద్భుతమైన మైలేజీని అందిస్తుండగా, ఇది 5-స్పీడ్ మాన్యువల్ గేర్‌బాక్స్‌తో పాటు ఆటోమేటిక్ ట్రాన్స్‌మిషన్ (ఌామీ) ఎంపికను కూడా అందిస్తుంది. మరోవైపు, రద్దీగా ఉండే రోడ్లపై ఌామీ వేరియంట్‌ను నడపడం చాలా సులభంగా ఉంటుంది.

విలాసవంతమైన ఇంటీరియర్స్, ఆధునిక ఫీచర్లు

కారు ధర తక్కువగా ఉన్నప్పటికీ, మారుతి సుజుకి దాని క్యాబిన్‌ను చాలా ఆధునికంగా రూపొందించింది. టాప్-ఎండ్ వేరియంట్లలో ఆపిల్ కార్‌ప్లే, ఆండ్రాయిడ్ ఆటోకు మద్దతు ఇచ్చే 7-అంగుళాల టచ్‌స్క్రీన్ ఇన్ఫోటైన్‌మెంట్ సిస్టమ్ ఉంటుంది. ఇందులో డిజిటల్ స్పీడోమీటర్, స్టీరింగ్‌పై అమర్చిన ఆడియో కంట్రోల్స్, ముందు పవర్ విండోలు, కీలెస్ ఎంట్రీ, 4-స్పీకర్ ఆడియో సిస్టమ్ వంటి ఫీచర్లు కూడా ఉన్నాయి. ఈ కారులోని 214-లీటర్ల బూట్ స్పేస్, చిన్న ప్రయాణాలలో కుటుంబ సామానును నిల్వ చేయడానికి సులభతరం చేస్తుంది.

భద్రతలో కూడా ఇది ముందుంది:

వినియోగదారుల భద్రతను దృష్టిలో ఉంచుకుని మారుతి సుజుకి ఆల్టో కె10లో అనేక భద్రతా ఫీచర్లను పొందుపరిచింది. ఈ సెగ్మెంట్‌లోని కారుకు ఇది ఒక ముఖ్యమైన అప్‌డేట్ కాగా, కంపెనీ ఇప్పుడు ఆరు ఎయిర్‌బ్యాగ్‌లను స్టాండర్డ్‌గా అందిస్తోంది. అదనంగా ఇది జుదీణతో కూడిన యాంటీ-లాక్ బ్రేకింగ్ సిస్టమ్, ఎలక్ట్రానిక్ స్టెబిలిటీ కంట్రోల్, వెనుక పార్కింగ్ సెన్సార్లు, ఇంజిన్ ఇమ్మొబిలైజర్, సెంట్రల్ లాకింగ్, స్పీడ్ అలర్ట్ సిస్టమ్ వంటి అవసరమైన భద్రతా ఫీచర్లను అందిస్తుంది. ఈ భద్రతా ఫీచర్ నగరంలో, హైవేపై ప్రయాణికులకు సురక్షితమైన ప్రయాణాన్ని నిర్ధారిస్తుంది. మారుతి సుజుకి ఆల్టో కె10 మధ్యతరగతి కుటుంబాల అవసరాలకు తగినట్లుగా రూపొందించారు. దీని కాంపాక్ట్ పరిమాణం వల్ల ఇరుకైన వీధుల్లో, రద్దీగా ఉండే ట్రాఫిక్‌లో దీనిని నడపడం, పార్క్ చేయడం సులభం. మారుతి సుజుకి రీసేల్ విలువ, దేశవ్యాప్తంగా సర్వీస్ సెంటర్లు అందుబాటులో ఉండటం వల్ల ఈ కారు నిర్వహణ చాలా సరసమైనదిగా ఉంటుంది. అయితే, మీరు తక్కువ బడ్జెట్‌లో నడపడానికి సులభంగా ఉండి, ఎక్కువ మైలేజ్ ఇచ్చే, మంచి రీసేల్ విలువ కూడా ఉన్న కారు కోసం చూస్తున్నట్లయితే, ఆల్టో కె10 ఒక గొప్ప ఎంపికగా నిలుస్తుంది.



నర్సింగ్ విద్యార్థులకు బ్రెస్ట్ క్యాన్సర్‌పై అవగాహన







కర్నూలు వైద్యం, అక్టోబర్ 06, (సీమకిరణం న్యూస్) : కర్నూలు మెడికల్ కాలేజీ ఆవరణలోని ప్రభుత్వ నర్సింగ్ కాలేజీలో సూపరింటెండెంట్ పర్యవేక్షణలో, నర్సింగ్ కాలేజీ ప్రిన్సిపల్ ఆర్. పద్మావతమ్మ ఆధ్వర్యంలో బ్రెస్ట్ క్యాన్సర్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జనరల్ సర్జరీ ప్రొఫెసర్ డాక్టర్ కె. మాధవి శ్యామల నర్సింగ్ విద్యార్థులు, శానిటేషన్ సిబ్బందికి బ్రెస్ట్ క్యాన్సర్ లక్షణాలు, ముందస్తు గుర్తింపు, పరీక్షల ప్రాధాన్యతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ కె. మాధవి శ్యామల మాట్లాడుతూ.. రొమ్ములో గడ్డ, రొమ్ము ఆకృతిలో మార్పులు, అసాధారణ నొప్పి వంటి లక్షణాలను నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు. బ్రెస్ట్ క్యాన్సర్‌ను ప్రారంభ దశలోనే గుర్తిస్తే మెరుగైన చికిత్స పొందే అవకాశం ఉంటుందని తెలిపారు. అనంతరం నర్సింగ్ విద్యార్థులు, శానిటేషన్ సిబ్బందితో ప్రత్యేక ఇంటరాక్షన్ సెషన్ నిర్వహించారు. ఈ సందర్భంగా బ్రెస్ట్ క్యాన్సర్‌కు సంబంధించిన వారి సందేహాలను వైద్యులు నివృత్తి చేశారు. మహిళలు బ్రెస్ట్ క్యాన్సర్‌పై అవగాహన పెంచుకుని, ముందస్తుగా వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జనరల్ సర్జరీ ప్రొఫెసర్ డాక్టర్ జయరామ్, నర్సింగ్ కళాశాల ఉపాధ్యాయులు, నర్సింగ్ విద్యార్థులు, శానిటేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎర్త్ పిట్స్‌లో బెడ్‌ల సిద్ధం

ఎంపీడీవో శ్రీనివాసరావు

హరిత రాయబారులు, జీపీ సిబ్బందికి అధికారుల సూచనలు





ప్యాపిలి, అక్టోబర్ 6 (సీమ కిరణం న్యూస్) : ప్యాపిలి గ్రామపంచాయతీ పరిధిలోని ఎర్త్ పిట్స్‌లో బెడ్‌లను సిద్ధం చేసి, వాటి నిర్వహణపై గ్రామపంచాయతీ సిబ్బంది, హరిత రాయబారులకు అధికారులు తగిన సూచనలు చేశారు. ఎర్త్ పిట్స్‌ను సక్రమంగా వినియోగించడంతో పాటు పరిసరాల పరిశుభ్రత, పచ్చదనం పెంపొందించేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ సందర్భంగా సిబ్బంది తమకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించాలని, ఎర్త్ పిట్స్ నిర్వహణలో నిర్లక్ష్యం లేకుండా చూడాలని అధికారులు సూచించారు. గ్రామంలో పారిశుద్ధ్యాన్ని మెరుగుపరచడంతో పాటు పచ్చదనం పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో, డిప్యూటీ ఎంపీడీఓ ప్రభాకర్, పంచాయతీ కార్యదర్శి నాగేశ్వరావు, హరిత రాయబారులు, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

కేంద్ర సర్కార్ నుంచి నెలకు రూ.3 వేల పెన్షన్.. దరఖాస్తు చేసుకోండిలా..!



ఈ పథకంలో చేరడానికి ఆసక్తి ఉన్న రైతులు సమీపంలోని కామన్ సర్వీస్ సెంటర్ ద్వారా నమోదు చేసుకోవచ్చు. వారికి ఆధార్ కార్డు, బ్యాంకు ఖాతా వివరాలు, భూమికి సంబంధించిన పత్రాలు మొదలైనవి అవసరం అవుతాయి. 18 నుండి 40.. వ్యవసాయం నుండి వచ్చే ఆదాయం ఎల్లప్పుడూ స్థిరంగా ఉండదు. వాతావరణ మార్పులు, వరదలు, కరువులు వంటి ప్రకృతి వైపరీత్యాలు పంట నష్టానికి, ఆర్థిక నష్టానికి కారణమవుతాయి. వయసు పెరిగే కొద్దీ రైతులు చురుకుగా వ్యవసాయం చేయలేకపోవడంతో వారి ఆర్థిక భద్రత ఒక ప్రధాన సమస్యగా మారుతోంది. ఈ నేపథ్యంలో చిన్న, సన్నకారు రైతులకు వారి వృద్ధాప్యంలో ఆర్థిక సహాయం అందించడానికి కేంద్ర ప్రభుత్వం 'ప్రధాన మంత్రి కిసాన్ మాంధన్ యోజన' అనే పథకాన్ని అమలు చేస్తోంది.

నెలకు ఎంత చెల్లించాలి?

రైతు చెల్లించాల్సిన నెలవారీ వాటా, పథకంలో చేరే సమయానికి వారి వయస్సుపై ఆధారపడి ఉంటుంది. 18 నుండి 40 సంవత్సరాల మధ్య వయస్సు గలవారు ఈ పథకంలో చేరవచ్చు. రైతు చెల్లించాల్సిన వాటా నెలకు రూ. 55 నుండి రూ. 200 వరకు ఉంటుంది. తక్కువ వయస్సులో పథకంలో చేరిన వారు సాధారణంగా తక్కువ నెలవారీ వాటాను చెల్లించాల్సి ఉంటుంది.

భార్యాభర్తలు విడివిడిగా సభ్యులుగా ఉండవచ్చు:

అర్హులైన భార్యాభర్తలు ఈ పథకంలో విడివిడిగా చేరవచ్చు. ఇద్దరూ తమ తమ పేర్ల మీద నిర్ణీత నెలవారీ మొత్తాన్ని చెల్లించాలి. 60 ఏళ్ల వయస్సు వచ్చిన తర్వాత ప్రతి ఒక్కరికీ నెలకు రూ. 3,000 చొప్పున పింఛను లభిస్తుంది. అంటే, భార్యాభర్తలు ఇద్దరూ ఈ పథకంలో సభ్యులుగా ఉంటే, వారిద్దరూ నెలకు రూ. 6,000 వరకు పింఛను పొందవచ్చు.

ఈ ప్రాజెక్ట్‌లో ఎవరు చేరవచ్చు?

18 నుండి 40 సంవత్సరాల మధ్య వయస్సు గల రైతులు ఈ పథకంలో చేరడానికి అర్హులు. ప్రధాన షరతులలో ఒకటి ఏమిటంటే, రైతు తన ఆధీనంలో గరిష్టంగా రెండు హెక్టార్ల సాగు భూమిని కలిగి ఉండాలి. పథకంలో చేరిన తర్వాత అతను నిర్దేశించిన నెలవారీ వాయిదాలను క్రమం తప్పకుండా చెల్లించాలి.

ఎలా దరఖాస్తు చేయాలి?

ఈ పథకంలో చేరడానికి ఆసక్తి ఉన్న రైతులు సమీపంలోని కామన్ సర్వీస్ సెంటర్ ద్వారా నమోదు చేసుకోవచ్చు. వారికి ఆధార్ కార్డు, బ్యాంకు ఖాతా వివరాలు, భూమికి సంబంధించిన పత్రాలు మొదలైనవి అవసరం అవుతాయి. ప్రధానమంత్రి కిసాన్ మాన్ ధన్ యోజన కింద, అర్హులైన చిన్న, సన్నకారు రైతులకు 60 ఏళ్ల వయస్సు తర్వాత నెలకు రూ. 3,000 పింఛను లభిస్తుంది. రైతులు 18 నుండి 40 సంవత్సరాల మధ్య వయస్సులో క్రమం తప్పకుండా చెల్లింపులు చేస్తూ ఈ పథకంలో చేరవచ్చు.

ఎలా దరఖాస్తు చేయాలి?

ఈ పథకంలో చేరడానికి ఆసక్తి ఉన్న రైతులు సమీపంలోని కామన్ సర్వీస్ సెంటర్ ద్వారా నమోదు చేసుకోవచ్చు. వారికి ఆధార్ కార్డు, బ్యాంకు ఖాతా వివరాలు, భూమికి సంబంధించిన పత్రాలు మొదలైనవి అవసరం అవుతాయి.

Editor, Printed, Published and Owned by Shaik Nazeer Ahmed Basha , H.NO. 3-104- 2 , Balajinagar, Kurnool - 518006, (A.P) , Printed at GK PUBLICATIONS , D.NO. 27/66, CHINNA MARKET, DIST. KURNOOL- 518001, ANDHRA PRADESH. E-mail : seemakiranamknl@gmail.com. RNI : APTEL / 2O18/ 76380, Cell : 9133399830, 8919971019. website : - www.seemaakiranam.com , www.seemakiranamnews.com , epaper.seemakiranamnews.com